ప్రజాశక్తి

Vol. 1, no. 381

(Dec. 22, 1946)

బెజవాడ, 1946

Record no. 683

Prajāśakti

Vol. 1, no. 381

(Dec. 22, 1946)

Bejavāḍa, 1946

Record no. 683

Regd. No 4486 — 4 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

సంపుటి I | సోమవారం 29-12-4[illegible] | సంచిక 881

ఈ సంచికలో

- కాంగ్రెసుకు బ్రిటన్ సవాల్
- హైదరాబాదు ప్రజల స్వాతంత్ర్య పోరాటంలో ముస్లిం [illegible] [illegible]
- ఆంధ్రరాష్ట్ర విద్యార్థి మహాసభలో ఐక్యతానినాదాలు!
- [illegible] రైల్వే కార్మికుల పోరాటం

నైజాం నైనికపుదంతాలను ఖండిస్తున్నాం

నీపనై విచారణ జరపాలి

రాజకీయనాళ్లు బ్రిటన్ తీత్రంగా పనిచేస్తోంది

సంస్థాన ప్రజా మహాసభ స్థాయీసంఘ తీర్మానాలు

న్యూఢిల్లీ, డిసెంబరు [illegible]

[illegible]

సంస్థానాధి పతుల [illegible]

[illegible]

నల్లగొండ జిల్లాలో

[illegible]

దేశముఖుల [illegible]

[illegible]

అన్ని పార్టీల [illegible]

రాజకీయనాళ్ళ [illegible]

[illegible]

[illegible] ఉద్యోగుల [illegible]

[illegible]

నామమాత్రపు సంస్కరణలు

[illegible]

ఇంకా ఒరిమి వహించాలా

[illegible]

కేంద్ర ప్రభుత్వంలో మౌలానా ఆజాద్

అసఫాలీ స్థానంలో నియామకం

న్యూఢిల్లీ, డిసెంబరు 27

అమెరికాకు భారతప్రభుత్వ రాయబారిగా వెళుతూన్న అసఫాలీ స్థానంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ తాత్కాలిక ప్రభుత్వ సభ్యుడుగా నియమింపబడ్డారు.

పాటియాలాలో ప్రజానాయకుల అరెస్టు

పాటియాలా, డిసెంబరు 27

పాటియాలా సంస్థాన ప్రజామండలి నాయకులలో 8 [illegible] [illegible] అరెస్టు చేయబడ్డారు. [illegible] సంస్థాన ప్రజల [illegible] కౌన్సిల్ (ప్రాంతీయ సమితి) అధ్యక్షుడు [illegible]. పాటియాలా ప్రజామండలి [illegible]

[illegible] సంస్థాన ప్రజామహాసభ [illegible], [illegible] సిద్ధంకావాలి."

కాశ్మీర పోరాటం సాగుతూనే ఉంది

"కాశ్మీర పరిస్థితి మరింత [illegible] మైనది. ప్రభుత్వం ప్రజా విరుద్ధమైనట్టి [illegible] నాయకులను [illegible] [illegible] పద్ధతిని అవలంబిస్తున్నది. కాశ్మీర జాతీయ మహాసభను, ప్రజా [illegible] పోరాటాన్ని అణచాలని కాశ్మీర ప్రభుత్వం చేసిన పనులన్నీ వ్యర్థమయ్యాయి. పోరాటం ఇంకా సాగుతూనే ఉన్నది. ప్రజలు నానా బాధలు పడ్డారు. ఆర్థికస్థితి చెడిపోయింది. [illegible], [illegible] [illegible] ప్రభుత్వ [illegible] [illegible] అభివృద్ధినిరోధక వర్గాలకు, [illegible] [illegible] ఈ కాశ్మీర ప్రభుత్వం [illegible]

[illegible] అందువల్ల జాతీయమహాసభ ఎన్నికలను బహిష్కరించింది. ఈ ఎన్నికల ఫలితాలకు విలువ ఏమీ ఉండదు

ప్రజాపోరాటాన్ని బలపరుస్తున్నాం

"ప్రజల బాధలకు [illegible] [illegible], ప్రభుత్వ [illegible] [illegible] ఒగ్గక నిలిచినందుకువారిని అభినందిస్తున్నాం. జైలులోఉన్న షేక్ అబ్దుల్లాగారికి అభినందనాలు పంపుతున్నాము. కాశ్మీర ప్రజలపోరాటంతో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాము.

(మిగతా 13వ పేజీలో)

రాజ్యాంగచట్టం తయారుచేసే హక్కు భారతీయులకు ఉండరాదని బ్రిటన్ సవాల్

జాతీయ గౌరవాన్ని కాంగ్రెస్ రక్షించు

డిసెంబరు 6 వ తేదీ బ్రిటిష్ ప్రభుత్వమొక అవార్డునిచ్చింది. నిర్బంధంగా గ్రూపింగు ఉండాలని, ఇష్టంలేని ప్రాంతాలపై ఏ రాజ్యాంగ చట్టమూ రుద్దకూడదని బ్రిటిష్ ప్రభుత్వం ఆ ప్రకటనలో స్పష్టపరిచింది. ఇందువల్ల, తాత్కాలిక ప్రభుత్వం సెప్టెంబరులో ఏర్పడిన తర్వాత మొదటిసారిగా బ్రిటిష్ ప్రభుత్వానికీ, కాంగ్రెసుకూ మధ్య పెద్ద ప్రతిష్టంభన ఏర్పడింది.

★

నాలుగువారాల క్రితమే సర్దార్ పటేల్ వంటి కాంగ్రెసు నాయకులు రాజ్యాంగ నిర్మాణసభ డిసెంబరు 9వ తేదీ బ్రిటిష్ ప్రభుత్వం కావాలన్నా, వద్దన్నా తప్పక సమావేశమవుతుందని ఇల్లు గుర్తి చెప్పారు. లీగు వచ్చినా రాకున్నా ఆ సభ తన కార్యక్రమం నెరవేరుస్తుందని వారు ప్రకటించారు.

ఆ తేదీనే సభేమో సమావేశమయింది. కాని, నిజమైన అధికారం ఢిల్లీలో కాక లండన్‌లో ఉన్నదని బ్రిటిష్ ప్రకటన (డిసెంబరు 6) వెల్లడిచేసింది. ఇందుతో రాజ్యాంగసభ చర్చలన్నీ కేవలం నాటకం క్రింద తయారయ్యాయి.

ఈ సభ ఎంత శక్తి హీనమో, బ్రిటిష్ ప్రభుత్వంమీద ఎంతగా ఆధారపడిందో ఒక్క అంశం వెల్లడిస్తున్నది. అదేమంటే, భారతదేశాన్ని స్వతంత్ర ప్రజాస్వామికం (రిపబ్లిక్)గా ప్రకటించే నెహ్రూ తీర్మానాన్ని ఆమోదించలేకపోయారు. తమ ఆశయాన్ని స్థూలంగా ప్రకటించే ఈ తీర్మానాన్ని కూడ వాయిదా వేయవలసి వచ్చింది. కేవలం వట్టి మాటలతో కాలం వెళ్ళబుచ్చి, ఏ ముఖ్య వ్యవహారమూ ముగించకనే రాజ్యాంగసభ సమావేశం ముగించవలసి వచ్చింది.

బ్రిటన్ మాట తప్పింది

కాంగ్రెస్ కార్యవర్గాన్ని నేడొక విషమ పరిస్థితి ఎదుర్కొంటున్నది. కొత్త బ్రిటిష్ ప్రకటన, కేవలం బ్రిటిష్ ప్రణాళికలోని సూత్రానికో అర్థం చెప్పడంమాత్రమే కాదు. రాజ్యాంగసభను అపహాస్యపాత్రం చేసి, పార్టీ వర్గాల యుద్ధరంగంగా తయారు చేస్తున్నది. బ్రిటిష్ ప్రణాళిక ద్వారా అధికారం సంపాదించవచ్చుననే భ్రమలు తొలగిపోసాగాయి.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం, బ్రిటన్ మాటతప్పిందని ప్రకటించింది.

"బ్రిటిష్ ప్రణాళికకు వ్యాఖ్యానాలు చేయటంకాని, మరి కొన్నిసూత్రాలు చేర్చడంకాని జరగదని పూర్వం బ్రిటన్ హామీ ఇచ్చింది. ఆ హామీని త్రోసి పుచ్చి ఇప్పుడు బ్రిటిష్ ప్రభుత్వమొక ప్రకటన చేసింది. ఇంతవరకు కార్యక్రమం ముందుకు సాగుటకు కారణమైన బ్రిటిష్ ప్రణాళికను చాల విషయాలలో డిసెంబర్ 6 నాటి ప్రకటన దాటిపోతున్నది.

తిరిగి ఇలా వుంది:

"వారు (బ్రిటిష్ ప్రభుత్వం) ఇప్పుడు, రాజ్యాంగ నిర్మాణసభకు సభ్యులను ఎన్నుకోవటం జరిగి ఎన్నోరోజులు గడిచిన తర్వాత జోక్యం కల్పించుకుంటున్నారు. ఇందువల్ల ప్రమాదభరితమైన పరిస్థితి ఏర్పడింది."

నగ్న సత్యం

ఈ కొత్త వ్యాఖ్యానాలు, ప్రమాద పరిస్థితి ఏటువల్ల ఏర్పడ్డాయి? బ్రిటిష్ ప్రభుత్వం సంప్రతింపుల కాలంలో ఉపయోగించిన భాషను వదిలిపెట్టింది; భారత స్వతంత్రాన్ని అటంకపరిచే ప్రతి అంశాన్నీ తానుపయోగించుకుంటానని బ్రిటన్ ఈకొత్త ప్రకటనలో నగ్నసత్యాన్ని వెల్లడించింది.

ఒకటి: ఇష్టంలేని ప్రాంతాలపై ఏ రాజ్యాంగ చట్టమూ బలవంతంగా రుద్దము అని స్పష్టపరిచింది. ఇందుతో ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకోవాలనే లీగు వాదకత్వానికి బలమిచ్చినట్లయింది. అక్కడి ప్రజల అనుమతిలేకుండానే భారతదేశాన్ని విభజించాలనే ప్రజాతంత్ర విరుద్ధమైన లీగ్ వాంఛకు దోహదమివ్వడమే బ్రిటిష్ ఉద్దేశం.

రెండు: రాజ్యాంగ నిర్మాణసభ తయారుచేసిన రాజ్యాంగచట్టం, పార్లమెంటు ఆమోదించాలి. ఆ చట్టంలో అన్ని అల్పసంఖ్యాక వర్గాలకు "సంపూర్ణ స్వతంత్రం" ఉండనే అవచట్టాన్ని ఆమోదిస్తాము అని కూడ బ్రిటిష్ ప్రకటన నొక్కి చెప్పింది.

కామన్సుసభలో డిసెంబరు 13 న జరిగిన భారతదేశ చర్చలో, అలెగ్జాండర్ ప్రభుత్వ దృక్పథాన్ని ఇలా వివరించారు:

"భారతీయులు తమ రాజ్యాంగాన్ని తామే నిర్మించుకొనేందుకు బ్రిటిష్ ప్రభుత్వం అవకాశమిచ్చింది....వారందరు ఒకచోటచేరి స్వతంత్ర రాజ్యాంగాన్ని, మైనారిటీలహక్కులకు భంగం ఏర్పడకుండా చేయమనికూడ మనం కోరుతున్నాము.

"అలాంటి రాజ్యాంగ చట్టాన్ని భారతీయులు తయారుచేసుకునివస్తే, బ్రిటిష్ ప్రభుత్వం అందులోని ప్రతిఅంగాన్ని అమలు జరుపుతుంది. అన్ని మతాలకూ, అల్పసంఖ్యాకులకు సంపూర్ణ స్వతంత్రం ఇవ్వగల వ్యవస్థకు అధికారం అప్పగిస్తుంది."



రచయిత: బి. టి. రణదివె

సంస్థానాలను ఉసికొల్పారు

అంటే ఏమతానికిగాని సంపూర్ణ స్వతంత్రం వుందా లేదా అనేది బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించాలన్నమాట. ఈ "సంపూర్ణస్వతంత్రం" లేదన్న సాకుతో ఏ భారత రాజ్యాంగాన్ని కాని వీటోచేసే హక్కు తనకున్నట్టు బ్రిటిష్ ప్రభుత్వం అంటున్నది.

మూడు: లీగు వచ్చేవరకు, సంస్థానాధిపతులు రాజ్యాంగసభలోకి రావటమనేది ఉండదని క్రిప్స్ అన్నారు.

డిసెంబరు 12 న కామన్సు చర్చను ప్రారంభిస్తూ సర్ స్టాఫర్డు క్రిప్సు ఇలా ప్రకటించారు:

"రాజ్యాంగనిర్మాణసభలో ప్రధాన మతవర్గాలన్నిటి ప్రాతినిధ్యం ఉండాలని, సంస్థానాలు కోరడం సహజమే. ఒకే ఒక మత వర్గంతో సంప్రతింపులు జరపటం సంస్థానాధిపతులకు ఇష్టంలేదు. రాజ్యాంగ నిర్మాణసభలో ముస్లింలీగు ప్రవేశంమీద కొంతవరకు, సంస్థానాధిపతుల సహకారం ఆధారపడి ఉంటుంది."

లీగుసభ రాజ్యాంగసభలో చేరకుండా బయట ఉండమని బ్రిటన్ ప్రోత్సహించింది. లీగు ప్రవేశిస్తేనే, సంస్థానాధిపతులు ప్రవేశిస్తారని ప్రకటించింది. ఇదీ అసలు బ్రిటిష్ ప్రణాళికలోని అంతర్యం. ఈ రోజు వర్కింగ్ కమిటీ ముందు ప్రత్యక్షం నిలిచింది.

బలాత్కారంగా గ్రూపుల నిర్మాణం

ముస్లింలీగుకు కాంగ్రెస్‌కు మధ్యనున్న అసలు వివాదాంశం రాష్ట్రాల జతపరుపు గ్రూపింగు సమస్య.

రాష్ట్రాలు తప్పనిసరిగా గ్రూపులలో చేరనక్కరలేదని కాంగ్రెస్ వాదం. బెంగాలులో చేరడానికి, మానకి అస్సాంకు స్వతంత్రముందని, అలాగే, గ్రూపులో సరిహద్దు రాష్ట్రం చేరడమా లేదమా అనేది ఆ రాష్ట్ర ప్రజలు యిష్టమని కాంగ్రెస్ అభిప్రాయపడుతున్నది.

లీగు అనేది ఒకటి, రాష్ట్రాలు స్వతంత్రమున్నా లేకపోయినా సరే గ్రూపులలో తీరాలని, కొత్త రాజ్యాంగచట్టం తయారైన తర్వాతనే ఏరాష్ట్రమైనా గాని గ్రూపు నుంచి విడిపోవటానికి వీలుంటుందని లీగు అంటాడు.

ఇక్కడకూడ కాంగ్రెసుకు వ్యతిరేకంగా బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయమిచ్చింది. అస్సాం బెంగాలుతోను, సరిహద్దురాష్ట్రంను పంజాబుతోను కలిపి గ్రూపు అయితీరాలని చెప్పింది.

బలాత్కారంగా గ్రూపులు ఏర్పడటమన్నంతకన్న, ప్రజాతంత్ర విరుద్ధమైన నిర్ణయముండేదేదీ ఉండదు. భారతదేశాన్ని విభజించాలనే జిన్నా కుకొన్ని ఇలాంటి వసతులు కల్పించి సంతృప్తి పరచడానికి తప్పితే ఇదెందుకూ కాదు. అస్సాంరాష్ట్రానికి శాసనం తయారు చేయడానికి బెంగాలుకు ఏమధికారం వుంది? సరిహద్దురాష్ట్ర శాసనం తయారుచేసేందుకు పంజాబుకు ఏమి హక్కుంది?

కొత్త రాజ్యాంగచట్టం తయారయిన తర్వాత, రాష్ట్రాలు విడిపోవచ్చుగదా అనేది సమంజసం కాదు. అసలు ఆ రాష్ట్రాలు విడిపోవడానికి వీలులేని రీతిగా రాజ్యాంగచట్టం తయారుకావచ్చును.

సవాలును అంగీకరించం

బ్రిటిష్ ప్రణాళికలోకల్లా గ్రూపింగు ప్రజాతంత్ర సూత్రాలకే విరుద్ధమైన భాగం. విభిన్న జాతులమధ్య శాశ్వతంగా తగాదా రెచ్చగొట్టడమే ఈ గ్రూపుల అంతర్యం. ఈ గ్రూపింగు సరికాదని కాంగ్రెస్ నిర్ణయించటం న్యాయమైనదే.

బ్రిటిష్ ప్రభుత్వం కాంగ్రెస్ వాదనలను తిరస్కరించి, గ్రూపింగు తప్పనిసరి అన్నది; జాతీయ గౌరవ ప్రతిష్ఠలకు భంగకరమైన తీర్పు, దానిని కాంగ్రెస్ సవాలుగా భావించింది. బ్రిటిష్ ప్రణాళిక ప్రకారం రాజ్యాంగసభ చర్చలు సాగించవచ్చునని మాత్రం బ్రిటిష్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

ఈ సవాలును కాంగ్రెస్ నాయకులు ఎలా ఎదిరించనున్నారు? కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పరిస్థితి ప్రమాదభరితంగా వున్నదని చెప్పింది; తగాదాలకు బ్రిటన్ కేంద్రంగా వున్నదని విమర్శించింది. "దేశాన్ని నేడు ఎదుర్కొంటున్న సమస్యలు త్వరగా తేల్చవలసినవి, ప్రాముఖ్యత గలవి కావడం వాటిపై నిర్ణయాలు, పరిశీలన తీవ్రమైనవి కావడంతో" అఖిల భారత కాంగ్రెస్ కమిటీని సమావేశపరచాలని నిర్ణయించింది.

ఇది బ్రిటిష్ ప్రభుత్వానికి చేసిన గట్టిహెచ్చరిక అనటంలో సందేహం లేదు. కాని పూర్తిగా బ్రిటిష్ ప్రణాళికపైనున్న ఆశలు మాత్రం ఇంకా వదలిపోలేదు. తీవ్ర పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ గుర్తించింది. కాని భారత పరాభవానికి కారణమైన దారిదోరణిని వదిలిపెట్టి, స్వతంత్ర పోరాటం నడపాలని కాంగ్రెస్ నిర్ణయించలేదు. వర్కింగ్ కమిటీ తీర్మానంలో ఇలా వుంది:

"రాజ్యాంగనిర్మాణసభ ద్వారా స్వతంత్ర భారతదేశానికి రాజ్యాంగ చట్టాన్ని, భారత ప్రజలలోని వివిధవర్గాల స్వేచ్ఛాసహకారంతో తయారుచేయాలని కాంగ్రెసు ప్రయత్నిస్తున్నది."

కాని, స్వతంత్ర రాజ్యాంగ శాసనం నేటి బ్రిటిష్ ప్రణాళిక క్రింద సాధ్యంకాదని ఇప్పుడు తేలిపోయింది. ఇప్పటి శక్తి హీనమైన రాజ్యాంగసభ అలాంటి చట్టాన్ని తయారుచేయలేదు.

స్వతంత్ర రాజ్యాంగ శాసనం తయారుచేయాలంటే, నేటి బ్రిటిష్ ప్రణాళికను కాంగ్రెసు విధ్వంసం చెయ్యాలి. మన దేశాన్ని ఆక్రమించి ఉన్న బ్రిటిష్ ఆయుధబలాలను నిర్మూలించాలి.

ముస్లిం ప్రజల సహకారాన్ని పొందాలి

ఇందుకు కాంగ్రెసు, ప్రజలందరి సహకారాన్ని, ముస్లిం ప్రజల సహకారాన్ని పొందాలి. నిర్బంధ గ్రూపింగును వ్యతిరేకిస్తూ, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ యిలా తీర్మానించింది:

"రాజ్యాంగచట్టాన్ని తయారుచేయడంలో కాంగ్రెసు దృక్పథం ఏమంటే: ఏ రాష్ట్రం మీదగాని, ఏ ప్రాంతంమీదగాని, బలవంతంగా ఎట్టి నిర్ణయాన్ని రుద్దకూడదు. అన్ని రాష్ట్రాల, అన్ని పార్టీల సహకారంతో స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని తయారుచేయడమే కాంగ్రెసు ఆశయం."

భాషనుబట్టి, సంస్కృతినిబట్టి, విభిన్న జాతులుగా అభివృద్ధిపొందుతున్న ప్రజలకుకూడా పై సూత్రాన్నే కాంగ్రెసు వర్తింపచేయాలి. బెంగాల్, పంజాబ్, సింధు మొదలయిన భాషా ప్రయుక్త ప్రాంతాలు కేంద్ర ప్రభుత్వంలో చేరడానికిగాని, చేరకపోవడానికిగాని స్వేచ్ఛ వుంటుందని స్పష్టంగా, అనుమానాలకు తావులేకుండా ప్రకటించాలి. ఆయా ప్రాంతాల ప్రజలే ఈ సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పాలి. జనవంతంగా కేంద్రప్రభుత్వాన్ని నిర్మించి...

(మిగతా 13 వ పేజీలో)

చిన్న కథ ★ ★

మనం తెలుగువాళ్ళం

పి. లక్ష్మీకాంతమోహన్

ఆ మోతకి కాకులూ, గువ్వగూబలూ అరుస్తూ లేచిపోతున్నాయి. చలిలో ముస లమ్మలు వణికినట్లు వణుకుతూన్న చెట్లు వండుటాకులూ, యెండుటాకులూ రాలుస్తు న్నాయి. యెండుపుల్లలు 'కిక్' మనికూని విరిగి క్రిందపడుతున్నాయి. అది తెలంగాణా: తెలుగువారు అడవులు నరుకుతున్నారు.

"కొట్టుండి కొట్టుండి, హూం,"కొండయ్య ముసలితండ్రి వుషారెత్తిస్తున్నాడు. మధ్య మధ్య 'అనగా అనగా ఒకరాజుంట' అనే 'శాస్త్రాన్ని'గూడా చెపుతూన్నాడు కుర్రాళ్ళకి.

"వాడులాడ మాకంతకా!" ముసలాయన కూకలేశాడు. కొంతమంది వొజుంగ చుట్టూ తేరి మంచెపేళ్ళకోసం కొట్టుకలాడుతున్నారు, 'స్త్రైధవరాజ్యం, మంచిపీళ్ళుగూడా దొరకవు'

పడమటిగాలి చెట్లతలల్ని దాటుతూ లోనికి దొరబడుతూంది. గొంతుల్లోగుండా ఊపిరి తిత్తుల్లోకి మారి దాహంతి పుట్టిస్తూంది. వారి వంట్లోగుండా'బల'పుట్టి చెమటపుడికివస్తోంది బేటికి. ముడివానలో తడిసినట్లున్నారంతా.

"అర్రె. కాలు. నెత్తురు!" వారంతా ఒక్కసారి మొల్లుష్టున్నారు. గొడ్డలివేటుకు వొతనికాలు తెగింది. జుయ్యమని రక్తం చిమ్ముతూంది. దబదబ్బున కొండయ్య ముసలితండ్రివైగుర్తచించి అకాలుకిచుట్టేడు. "కొత్తమేకం. కొత్తయవారం. కూసిని సీళ్ళున్నా బాగుండేది" అని అన్నాడు. గుడ్డ చుట్టినా నెత్తురుధార ఆగలేదు. కారుతూన్న చెమటని తలాకాస్తాతీసి ఆగుడ్డను తడిసి, మళ్ళీపనిలో మునిగేరంతా.

పిల్ల టేకుచెట్లు, మోదుగచెట్లు, ఈతలు—ఫనాదన పడిపోతున్నాయి. కొట్టినకొమ్మల్ని లాగి 'తొడుగులు' వేస్తున్నారు కొంతమంది.

"వోరి పీకెంచుకురా పెధవగాడిది!" ముసలాయన కోప్పడ్డాడు కొండయ్య కొమ్మలు లాగటం చూసి. కొండయ్యకప్పటికి యెనిమి దేళ్ళు. పెద్దవాళ్ళంతా పనిచేస్తుంటే తనకీ ఏదో చెయ్యాలనిపుట్టి, గంతులేస్తూ కొమ్మల్ని గుట్ట వెయ్యసాగాడు.

"హేయ్!" వెనకనించి యెవరో తీతువ పిట్టలాగా అరిచేరు. అంతా అటుతిరిగేరు.

తీను పటేలు! యెందుకొచ్చాడో!

"హేయ్! యీ కంపనీ, కర్రనీ దొరగా రింటికి చేర్చండి సాయెంత్రం! తెల్సిందా!" యెర్రని కనుగుడ్లూ, దున్నపోతుకన్నా నల్లగావున్న వొళ్ళూ, వంకరమూతీ కల్గిన ఆ పటేలు బొమన్నాడు. ఆ అరుపుకి తెగ బలిసిన పిల్లకుక్కని చూసినంతగా భయ పడ్డారా కొట్టేవారు.

"యెందుకేంటండీ! మేం దబ్బిచ్చి కొను క్కున్నాంగా!!" యెవరో ఆ గుంపు మధ్యలోంచి కొంచెం బిగ్గిరిగానే అన్నారు.

"యెవడ్రా వాడూ! ఛట్!" ఛయ్ మన్నాడు పటేలు.

"నేనండీ!"

"యిట్రారా! మవ్వర్!"

లోపలధైర్యంగావున్నా పైకి ఒణుకుతూ వచ్చి నుంచున్నాడుకొండయ్య తండ్రి. ఆముసలాయన్ని పెద్ద తనమే అని చూడ కుండా, పెడిపెడీ పేంబెత్తంతో పదిదెబ్బలు వేసేడు పటేలు. ముసలాయన వొంట్లో యెక్కడోవున్న నెత్తురు తడబడుతూ ఆ వాతంలోకి వచ్చింది. ఆయనతోపాటు అక్కడున్న వారెవరూ యిదిచూచి కిక్కురు మనలేదు.

"కుక్కలకొడకా!" యెనిమిదేళ్ళ కొండయ్యతిట్టేడు. తండ్రిని చూడగా ఆ పిల్లవాని పసిరక్తం వేడెక్కింది. కొండయ్యని కొట్ట వస్తూన్న పటేల్ని కాళ్ళూమీదపడిబతిమ లాడేరు "పిల్లనన్నానిటే"అని అంతా.

"సాయంత్రానికి చేంది కర్రా కంపా. మీరు కొనుక్కున్నది ముదెవుగు. యిది దొరగారి అర్డరు! పోతే పూర్నోని అచెట్టుకి వేలాడగట్టి తాం అంటా కొడక ల్లాలా!" క్రోధముని పటేల్ గిర్రునవెనక్కి తిరిగి, తుక్కుదాట్లు వొంటోపోయాడు.

★

అట్లాఅడవులునరికీజులకొద్దీరెక్కలు ముక్కలుజేసికొని పుడకవ్వి, మిట్టలు తీసేసి, స్మశానంగావున్న ఆ నైజాము భూముల్ని సేద్యానికి నికివచ్చేట్లుచేసింది తెలంగాణా. అదిబరిగినలభై యేళ్ళు కావ స్తూంది. ముసలాయ చనిపోయిగూడా యిరవైయేళ్ళయింది. ఇప్పుడు కొండయ్యకి నలభైయెనిమిదోయేడు. పిల్లలు పిల్లల తండ్రి: నాలుగెకరాలపొమి.

పొలం వున్నదన్నమాటేగాని దానికో ముఖ్యా మొఖమూ చాలా మూలాలేదు. యెర్రని రప్పసురాళ్ళు, గులకరాళ్ళతో నిండి వుండేదాపొలం. యేవేళోకరకాలమొక్కలూ చెట్లూ యేటేటాకొట్టివేస్తూన్నా మళ్ళీతయా రయ్యేవి. నాగళ్ళని తుంపుల చేసుకొంటూ, సమము విరగ్గొట్టుకుంటూ యేదన్నాపైరు వేస్తే, వానదేముడు కన్నుదెరవకపోతే యేమీ పండేదిగాదు: అంతా మెట్టపైరు!

యేపేటా యూపాయి, రెండు రూపాయలు శిస్తు పెంచేవాడు జాగీర్దారు. వొకొక్కయేడు పంటంతా అమ్మి, యింకోయేట భార్యామెళ్లో వస్తువులమ్మీ, మరోయేట అప్పుజేసి—శిస్తులు గట్టి యీడ్చుకొస్తూన్నాడు సంసారాన్ని, బురదలో కూరుకుపోయిన బరువు బండిని దిక్కుయెద్దులు లాగినట్లు.

దీనికి తోడు వెట్టిచాకిరి. పటేలుకి, తాశీల్దారుకి, జాగీర్దారుకు - వాకటికేమిటి - మెద మీద తలవున్న అధికారికల్లా గాడిదబరువు మోస్తూ, దున్నపోతు చాకిరీ చెయ్యాలి. లేక పోతే తిట్లు, తన్నులు, బరువులెత్తటం చెట్లకి వేలాడగట్టటం-యెన్నో చేస్తారు అధికార్లు.

ఒకయేట తాను యెంత తన్నుకొన్నా శిస్తులు కట్టలేకపోయాడు. తనని లాక్కెళ్ళి, తన్ని, జాగీర్దారు యింటిముందు నుంచోబెట్టి వీపుమీద బరువెత్తారు. అప్పుడు తన తండ్రి వొకనాడు తనతో అన్నమాటలు జ్ఞాపకానికి వచ్చాయి: "అబ్బాయి కొండయ్యా! నాచిన్న తనంతో నేను నాతల్లిదండ్రాదులంచేత గూడా దెబ్బలు తినలేదు. తిట్లుగూడా తిట్టించుకో లేదు. ఆఖరికి యీ పటేలుచేత యింత వయసులో దెబ్బలు తిన్నాను. నా ఋణము యెట్లా తీర్చుకొంటావో!" అని కన్నీళ్ళు పెట్టు కొన్నాడు ముసలాయన. అది తల్చుకొన్న కొండయ్య గుండెలో యేదో గుచ్చుకొని, దెబ్బకిదెబ్బ అని బాధపడుతూంది అప్పటి నుంచి యిప్పటి వరకూ.

కాని తాను చెయ్యగలిగింది యేమీ లేదు పళ్ళు కొరుక్కోటంతప్ప. ఇలా జీవితంలో తనకి యేదీ కల్సిరాకపోతూండే సరికి, తన్ను పుట్టించిన దేవుడ్నితిట్టుకొంటూ, సంసారాన్ని యీదలేక యింట్లో పిల్లల్ని, పూర్ణోవాళ్ళని బూతులు తిరుతూ — చావలేక బతుకు తూన్నాడు కొండయ్య.

కాని లోపలమాత్రం యేదో అసంతృప్తి, ద్వేషం గూడుకట్టుకొ సాగాయి. యెవరినో మింగాలని వుండేది. యేదో చెయ్యాలని వుండేది. కాని మూగగోవులా అదేమిటో అర్థం చేసికోలేక పోయేవాడు.

కొండయ్యతోపాటు ఆ గ్రామంలోని వాళ్ళంతా యేదో మూగ బాధ అనుభవిస్తూ న్నట్లు తోస్తూంది కొండయ్యకి. చూడగా చూడగా, ఆ గ్రామస్తులు వేర్వేరు కొంపల్లో వుంటూ వున్నా, తన కుటుంబంలో వారే ఐనట్లూ, యేదో రక్తసంబంధం తనకి వున్నట్లూ అర్థమౌతూవస్తూంది కొండయ్యకి.

"అమ్మాయి సీతమ్మా! కూసిన మంచీ ళ్ళమ్మా" అప్పుడే పొలాన్నుంచి వచ్చిన కొండయ్య కూతుర్ని పిల్చేడు.

చిన్నకూతురంటే కొండయ్యకి యెంతో ప్రేమ. నల్లని అమాయికపు కళ్ళూ, చక్కని ముఖమూ కల్గి, నాన్నా నాన్నా అని ఆప్యా యంగాపలకరించే సీతమ్మని చూసినప్పుడల్లా, తన కష్టాలన్నీ మరిచిపోయేవాడుకొండయ్య. ఆమెని చూసినప్పుడు యెండదెబ్బ తిని పెట్టి వున్న కొండయ్య ముఖానికి చల్లని గాలి తగి లేది. ఆ చల్లని గాలికి అతని మనస్సులో యేమిటేమిటో ఆలోచనలు కలిగేవి.

పెద్దకూతుళ్లిద్దరకీ, కొడుక్కీ యెట్లాగో పెళ్ళిళ్లు చేసాడు. సీతమ్మ చిన్నకూతురు. పెద్దమనిషైంది. పెళ్ళికాలేదు. ఈ కాలంలో పెళ్లి అవటం - అందుట్లోనూ ఆడపిల్లకి - మాటలా! అందుకనే 'పెద్దాళ్ళు' యిల్లు కట్టి చూడు. పెళ్ళి చేసిచూడు అని అన్నారు. అయినా 'కక్కువచ్చినా, కళ్యాణం వచ్చినా ఆగదు' అన్న నమ్మకంతో కాలం వెళ్ళబుచ్చు తున్నాడు కొండయ్య.

పిల్లకి ఈడు ముదిరిపోయింది. ఇయ్యేడు తప్పకుండా పెళ్ళి చెయ్యాలనుకున్నాడు కొండయ్య. దానికితోడు పంటగూడా బాగా పండిందియ్యేడు.

యీ నైజాం 'రాజ్యం'లో పిల్లనిచ్చేకంటే యేట్లో పారేస్తే మంచిది. ఇక్కడగాదు. 'దచ్చాదిని - గుంటూరు బెజవాడవైపుని - యిస్తే మంచిదనుకొన్నాడు. అక్కడ తనకి చుట్టాలుండారు. అక్కడ చదువుకొన్నవాళ్లూ నన్నబియ్యమన్నం (మిగతా 8 వ పేజీలో)

రణగర్జన ★

కొగంటి గోపాలకృష్ణయ్యా

ంగాణ ప్రజలంత కలవాలోయ్
ఎవతో పోరాడి గెలువాలోయ్॥

నైజాంప్రభువన్న — నరకాసురుడు అన్న
హిట్లరు సోదరుం — డీ మీర్జ యిస్మాయిల్
త్తులే దేశములు లున్నారోయ్
త్తనము వెలిగించ దలచారోయ్ ॥తె॥

మనిజేసన్నట్టి — విసునూరు ప్రభువుతో
అసమాన మెనగ — కసిదీర పోరాడి
ంచి పగను సాధించాలోయ్
క్షన్య మంతంబు చేయాలోయ్ ॥తె॥

గభీర ఫిలో — తుఫాను లేచింది
తెలగాణాంతాన — విలయ తాండవమయ్యె
ఎరుద్రుల నిద్ర లేపాలోయ్
ఎకూటాన్ని దిగ మ్రింగాలోయ్ ॥తె॥

నాటి మినాతు — మేటితనమును జూపి
బందగీమరయ్య — ముందుండి శతపోరి
రజీవులు పిలుపు విచ్చారోయ్
ప్రసిద్ధి కడు గేయాలోయ్ ॥తె॥

కదనరంగంబు — కయ్యూరు వీరులై
శత్రుసంమున — చిటగాంగు యోధులై
ంచి మీ పసను చూపాలోయ్
యమౌకీర్తి గాంచాలోయ్ ॥తె॥

నేలయ్యా — కూలీలు, రైతులు
పీడితులొకటుల్ — పెనుభూతమును బట్టి
ప్పకేరూపు మాపాలోయ్
గాణ ముక్తికై పోరాలోయ్ ॥తె॥

నవశక్తినవశక్తి — విప్లవోజ్వల శక్తి
వెల్లివిరి నేడె — వీరత్వమును జూపి
ఏనాదంత మేల్కొన్నాదోయ్
గాణ ప్రజకంఠ మున్నాదోయ్ ॥తె॥

గర్జించిద్రించి — శంఖంబు పూరించి
రణభేరిగించి — విజయంబు సాధించి
రాజ్యంబు నిర్మించాలోయ్
దినమని జగతి చాటాలోయ్ ॥తె॥

కూలి తమ్ముడితో

బి. పార్వతి

ఎలుగెత్తి పిలిచినా రైతన్నా
ఏతమెంతావులా రైతన్నా
నిండుచేలల్లోన నిలచి ఉండావా
పక్షులకైత్తుమని వొరిగి ఉండావా ॥ఎ॥

మనసత్తె సంపదలు మనతెలుగు గాద్గాలు
మగిడి వొత్తుండంగ మళ్ళి పోతావేల
పొరుగింట కెల్లినా పనికి మాలిద్దుమ్ము
మళపల్లు తిరిగింది మనతెలుగు వత్తోంది ॥ఎ॥

నీ కిరితిన్నాను. వీమంచి బాగాను
అలు లిద్దలతోడ అడలెత్తి పోతుంట
పీసాయమడుగుతూ నీ కూలి తమ్ముడ్ని
కలిసి పోదామని నిలచి ఉండామురా ॥ఎ॥

ప్రకాశంమంత్రివర్గంతోడ్పాటు రైతులకా, జమీందార్లకా?

బ్రిటిషువారికన్నా జమీందార్లూ భూస్వాములే రైతులపై దాడి ప్రారంభించారు. ఇప్పుడు ప్రభుత్వంకూడా వీరికి తోడైంది. జమీందారీ దురంతాల నోట చిన్న మూసుకొని, రైతుల తమ సొంతహక్కుల కోసం సిద్ధపడితే ఎక్కడలేని కాఠిన్యంతో ప్రభుత్వం, మారణాయుధాలతో వారిని విరుచుకు పడుతోంది. ... ఇది కాంగ్రెసు మంత్రివర్గమేనాయనిపిస్తోంది.

దుర్భిక్షపరులకు రక్షణ, అన్నార్తులపై కాల్పులు

[illegible]

రైతులూ జమీందారులూకూడా భూములలో ప్రవేశించకుండా 145 సెక్షన్ ఇచ్చింది. రిజర్వు పోలీసులను కాపలా పెట్టింది. ... ప్రభుత్వం రిజర్వు పోలీసులను వెనక్కు పంపివేసింది. 145 సెక్షనును రద్దుచేసింది. ...

[illegible]

విశాఖజిల్లా రైతునాయకులపై 144 సెక్షను

[illegible]

చల్లపల్లి ఎస్టేటులో జమీందారీ దురాక్రమణకు ప్రభుత్వ మద్దతు

[illegible]

— సందూరి ప్రసాదరావు

5 వ పేజీ తరువాయి

మనం తెలుగువాళ్లం

[illegible]

తెలంగాణా ప్రజాశక్తి అనుబంధం

తెలంగాణా ప్రజలపై దారుణ హింసలు

సంఘటితశక్తితో ప్రజాప్రతిఘటన

బృందరు వల్లిద తెలంగాణా సహాయక సంఘం నిజాం సంస్థానంలో జరుగుతున్న అత్యాచారాలను తెలిసికొనిరమ్మని రాయబార వర్గాన్ని నియమించింది. దానిలో నేనూ, షేక్ మస్తాన్, ... రామారావు 9 వ తేదీన ... వెళ్ళాము. ... మా రాయబార ఆశయాన్ని ప్రజలకు తెలియజేశాము. ...

[illegible]

బురకచర్ల ప్రజాఐక్యత

[illegible]

రావిపహాడ్ గ్రామం

[illegible]

పాతర్లపాడులో మిలటరీదాడి

[illegible]

రామన్నగూడెం

[illegible]

గోవాడ నిరీక్షణరావు
ఆంధ్ర రాయబారవర్గ సభ్యుడు

చిలపగుంట్ల

[illegible]

దేశముఖ్ గుండాలదాడి

[illegible]

దేశముఖ్ ముందు హాజరు

[illegible]

హైద్రాబాద్ ప్రజల స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింవీరుల ఉజ్జ్వల పాత్ర

నైజాం నిరంకుశపాలన ముస్లిం ప్రజలకు చేసే ఘోర అన్యాయాలు

నైజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బ్రహ్మాండమైన ప్రజాపోరాటం సాగుచున్నది. రైతుకూలీలు ఐక్యమై తమ శత్రువులతో వీరోచితంగా పోరాడుతున్నారు. వీరిలో హిందువులు, ముస్లింలు, హరిజనులు కష్టజీవులందరూ ఉన్నారు. వీరు నేడు ఒకే నినాదం ఇస్తున్నారు. "హిందూ ముస్లింలు ఐక్యమవ్వాలి." నేడు ఐక్యంగా ఒకే గమ్యస్థానంవైపు పురోగమిస్తున్నారు. ఈ గమ్యస్థానం, అందరి స్వాతంత్ర్యం, అందరి సౌఖ్యజీవనం, సౌభ్రాతృత్వం.

ముస్లింకవులు వైజ్ఞానికులు

హైద్రాబాదు ప్రజాపోరాటం మొదల ముస్లిం రైతుకూలీలేగాక, హైద్రాబాదు విద్యాధికులలోగూడా సంపూర్ణ సానుభూతి ఉంది. ఉర్దూ అభ్యుదయకవులు, రచయితలు ప్రజాపోరాటంపై గేయాలు రచించారు. తెలంగాణా రైతుల వీరోచిత పోరాటాలతో ప్రభావితుడై మీర్ మహమ్మదు అలీఖాన్ "మైకష్"గారు వాలెంల ప్రజలకు జోహారు అర్పించారు. "న్యాయవాంఛితుల" అనుశీర్షిక క్రింద కార్మికోద్యమంపై ప్రభుత్వ దౌర్జన్యాలను ఖమ్రుద్దీన్ సరోష్మస్తుగారు తీవ్రంగా ఖండించారు. తహసన్ సర్వరీగారు పద్యాలు వ్రాశారు. హిందూ ముస్లిం రైతు కూలీల, విద్యార్థుల, కవుల రచయితల ఐక్యతచే వీరోచితంగా పోరాడే ప్రజలు ఉత్సాహితులౌతున్నారు. ఆంగ్లేయుల "నమ్మకమైన స్నేహితుడు" నైజాంకు గాభరా పట్టించి పోతున్నవి.

విభజించి పరిపాలించు సామ్రాజ్య నీతి

విభజించి పరిపాలించు నీతి సామ్రాజ్యవాదుల చాలా పాత ఆయుధం. సంస్థానాధీశులుగూడా వీరి మార్గాన్నే అనుసరిస్తారు. నైజాంకు మాత్రం ఇది ప్రత్యేక ఆయుధం. నైజాం తనకు వ్యతిరేకంగా విప్లవాన్ని చెంరేగడంజూచి ప్రజాపుద్యమానికి ఎల్లప్పుడు "ముస్లింలకొన్న" ఉద్యమమను పేరిచ్చి తన నిరంకుశత్వాన్ని నిలుపుకోజాలడు. హిందూ ముస్లింలమధ్య అనైక్యత, తగవులు పెంచి జాగీర్దారీ దోపిడీ విధానాన్ని రక్షించారు. ఈ పాలసీని అమలు పరచుటయందు బ్రిటిషు సామ్రాజ్యవాదులు ఎల్లపుడూ ఇతనికి సహాయము చేస్తూ వచ్చారు. అభివృద్ధి నిరోధకులగు మజ్లిను ఇత్తెహాదుల్మసల్మీను నాయకులు ఈ అభిప్రాయాన్ని ప్రచారం చేయుటయందు బాగా సహాయపడ్డారు. "ముస్లింల ఆధిక్యత", "ఇస్లామి ప్రభుత్వం" అను నినాదాలిచ్చి, హిందూ ముస్లిం ఐక్యత ఏర్పడకుండాజేసి ప్రజాస్వామిక ఉద్యమాలను వ్యతిరేకించారు. జాగీర్దార్లకు అమ్ముడుపోయిన పత్రికల్లూ, ఆంగ్లేయులూ, ఎట్లు చెప్పితే అట్లు ప్రకటించారు.

ఇంతకు పూర్వం పారసత్వాలకై, ప్రజాప్రభుత్వానికై బయలుదేరిన పోరాటాలకన్నిటికి వ్యతిరేకంగా ఆయుధం ఉపయోగింపబడింది. "ముస్లింలకు వ్యతిరేకము" అనే నినాదంపై ముస్లిములు రెచ్చగొట్టబడ్డారు. హిందూ–ముస్లిం కలహాలు కల్పించబడినవి. యీ సాకుతో ప్రభుత్వం ఉద్యమాలను అణచివేసింది. 1938 ప్రజాపెల్లువలో వచ్చిన పోరాటాలకిదే గతి పట్టింది. 1938లో స్టేటు కాంగ్రెసుపై నిషేధం, ఇదేకారణం జూపిస్తూ పెట్టబడింది. నేడుగూడా స్టేటు కాంగ్రెసు ఉద్యమం బలపడకుండా, ఇదే ఆయుధం ఉపయోగింపబడుచున్నది. మతకలహాలు రెచ్చగొట్టబడుచున్నవి. స్టేటు కాంగ్రెసు కార్యకర్తలను ముస్లింగూండాలచే హత్యచేయించి, వాటికి హిందూ–ముస్లిం కలహాల స్వరూప మివ్వబడుచున్నది. ఇదే సాకుతో పౌరసత్వాలు అణికట్టబడుచున్నవి.

ప్రభుత్వ అపజయం

1946లో కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రమహాసభ, ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నాయకత్వాన నడుపబడుచున్న ప్రజా స్వాతంత్ర్య పోరాటాలను "ముస్లింలకు వ్యతిరేకం" అనుటకు నైజాంప్రభుత్వానికి గుండెకాలటం లేదు. కష్టజీవులు, విద్యాధికులు స్వాతంత్ర్య పోరాటమునందు పాల్గొనుటచే నైజాం కాళ్ళక్రింది భూమి జారిపోతున్నది. హైదరాబాదులో హిందూ–ముస్లిముల మధ్య ఐక్యత అభివృద్ధి చెందితే, ప్రజాపు్యవసం పుష్పించి వరిస్తే, రైతులు – కూలీలు విద్యార్థులు తల ఎత్తితే, తమ సామ్రాజ్యం గతి ఏమి కామన్నదో అని ఆంగ్లేయులు గాభరాపడ్డారు.

హైద్రాబాదు సంస్థానంలో నిరంకుశత్వాన్ని అంతమొందించి ప్రజలు తమ ప్రజాస్వామిక ప్రభుత్వం స్థాపించుకొనుటయందు జయము గాంచితే, కాశ్మీర్, తిరువాన్కూరులో

హిందూ – ముస్లిం కార్మికులపై పోలీసు లాఠీచార్జి చేసింది. వారంలో పోలీసు కాపలా పెట్టబడింది. తగవులు పెంచజూచారు. కాని హిందూ – ముస్లిం కార్మికయువకులు తమ వాలంటీరు సైన్యాన్ని నిర్మించారు. గుండాగిరిని ఎదుర్కొన్నారు. సమ్మె చేసిన 15000 మంది కార్మికులలో మూడవవంతు ముస్లింలు

ముస్లిం నాయకుల రెస్టు

సయ్యదు మగ్దూం

(ఔరంగాబాదు) బట్టలమిల్లు యూనియన్ అధ్యక్షులు. వీరు మొదట స్వయంగా కార్మికులు సమ్మెచేయించి కార్మికులను తమ హక్కులకై పోరాడుటకు నిర్మించిన నేరముపై యజమానులు వీరిని ఎన్నియో సంవత్సరాలక్రింద పనినుండి తొలగించారు. వీరు మహారాష్ట్రప్రాంత ముఖ్య కార్మిక నాయకులు. నైజాంప్రభుత్వం వీరిని జొరంగా

షాహబాదు సిమెంటుఫ్యాక్టరీ యూనియన్ అధ్యక్షులైన ...కార్యదర్శి ఇక్బాలార్జీన్, సహాయకార్యదర్శి అబ్దుల్ ... పోలీసులు అరెస్టుచేసి జైల్లోవేశారు.

ఈనాయకులిద్దరూ స్వయంగా కూలీలు. వీరు కూలీలుమాత్రమే కాదు, పట్టణంలో హిందూ–ముస్లిం ప్రజల్లో వీరికి మంచి పలుకుబడివుంది. ప్రజలు వీరిని మార్గదర్శకులుగా భావిస్తారు.

షాహబాదు ముస్లిం యువజన సంఘ కార్యదర్శి, రైతుకూలీ నాయకులగు సర్దారీ అజాముగారిని అరెస్టు చేయుటకు పోలీసులు వెంటాడుతున్నారు. కాని ప్రజలు వారిని రక్షించారు. రహస్యంగా ఉండి ఉద్యమం నడిపిస్తున్నారు.

వరంగల్లు మతకలహాలకు ప్రసిద్ధి. హిందూ, ముస్లిం కార్మికులు ఐక్యమై అజాంజాహి మిల్లు సంఘం ... కార్మికసంఘం ఏర్పరచుకున్న తర్వాత ఈ కొట్లాటలు తగ్గినవి. ప్రస్తుతం ఒక నెలపైనుండి సమ్మెపోరాటం ఐక్యంగాసాగిస్తున్నారు. ప్రభుత్వం గూండాల

మగ్దూం మొ...

హైద్రాబాదు ...

కాంగ్రెసు ...

త్వరగా అభివృద్ధి ... ట్రేడ్‌యూనియన్ ... 60 వేల హిందూ ము... దికి వ్యతిరేకంగా ... సంఘటితపరిచారు. ... పోరాటంతోపాటు ... లించిన వామమార్గ ... వ్యతిరేకంగా ... ఆల్ హైద్రాబాదు ... గ్రెసు తన ప్రధాన ... సత్యాగ్రహాల్యాంగ ... రించింది. ప్రజా ... ముస్లిం కార్మికులు, సోదరులతోపాటు నిరంకుశ ప్రభు ప్రభుత్వాన్ని సంస్థానం హిందు ... ఈ ఉద్యమం అగ్ని...

మధ్యతరగ...

ఈనాడు ముస్లిం దుర్భర పరిస్థితిలో ... మధ్యతరగతి ముస్లిం ... నిరుద్యోగం ... దెరుపులేదు, చిన్న ... పోషణ చేయలేక దోపిడితో వీరుగూ... సంఘాలను స్థాపించి ... సోదరులతోపాటు ... వ్యతిరేకంగా, మంచి సాధించుకొనుటకై ... ఉపాధ్యాయుల ... ప్రభుత్వ ... ఆరంభమైంది. ... ప్రదర్శనాలలో ... పాల్గొంటున్నారు. ... యువకునికి జాగీర్దారు ... దరగోళంలో తన ... మయంగా అగపడుత ... ఉపవాసం, ... పెట్టుబడిదార్లు, జాగీర ... కష్టజీవుల రక్తాన్ని ... నియంతృత్వం ... గొంతూ నొక్కుచున్న... యాలు ప్రభుత్వ ద్వే... ఇద్దరూ కలిసి దాన్య... మన్నారు.

పట్టణాలలో ము... తరగతి విద్యార్థి ... పోరాటంలో తమ ... అంద మన్నారు.

జమీందార్లకు ముస్లిం రైతు ...

వల్లెటూళ్ళల్లోనుం... గ్రామమేమలమంది ...

పెట్టుబడిదార్ల దోపిడీకి తీవ్ర ప్రతిఘటన

ఉద్యమం బలప్రదమవుతుంది. సంస్థానాల ప్రజలందరుకూ దేవిధంగాలేస్తే ఏమకుతలదాను కొనుటకు యొక్కడ స్థలంవుతుంది? సంస్థానాలను ఆర్థిక, సైనిక కేంద్రాలుగా చేసి భారత బండాన్నంతా బానిసగావుంచు తమ ప్లానులన్నీ భగ్నమైపోతాయి, అందు కొరకే ఆంగ్లేయులు, నైజాం ఆలోచించారు. ప్రజాపోరాటానికి "కమ్యూనిస్టు విప్లవం" అనుపేరిచ్చి అణవాలనని నిర్ణయంజరిగింది. ఇంకేముంది లక్షలకొలది రైతుల, కూలీల, యువకుల ఉద్యమాన్ని అణచుటకు నైజాం, ఇంగ్లీషు సామ్రాజ్యవాదులు మారణహోమం ఆరంభించనే ఆరంభించారు. పోలీసులు లాఠీదెబ్బలు కురిపించారు. సైనికులు తుపాకులు కాల్చారు. మార్షల్‌లా అమలు జరిగింది. ఎందరో హత్య చేయబడ్డారు. చాలమంది గాయపడ్డారు. వేల సంఖ్యలో జైల్లో వేయబడ్డారు. కమ్యూనిస్టు పార్టీ పత్రికలు సంస్థానంలో నిషేధించబడ్డాయి. ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీలుగూడ నిషేధింపబడినవి.

ఏ ముస్లింలను హిందూ–ముస్లిం ఐక్యతకు ప్రజాస్వామ్య పుద్యమాలకు వ్యతిరేకంగా నైజాం ప్రభుత్వం ఉపయోగిస్తుందేదో, ఆ ముస్లింలనే నైజాం ప్రభుత్వం ఏరి ఏరి అరెస్టు చేయవలసివచ్చింది.

ముస్లిం కార్మికుల వీరోచిత పాత్ర

15 వేల బట్టల మిల్లుల కార్మికులు సర్వవ్యాపిత సమ్మెచేసినప్పుడు నైజాం ప్రభుత్వానికికలిగిన దిగులుకు అంతమేలేదు. సమ్మె ఆరంభంకాకముందే కార్మిక నాయకులను, పుత్తాహాలగు కార్మికులను అరెస్టుచేసింది.

బామయంను అరెస్టుచేసింది. దీనికి నిరసన దెలుపుతూ కార్మికులు సమ్మెలు చేశారు. ఊరేగింపులు జరిపారు.

మౌల్వీ షఫైఖారు అహమదు

ఔరంగబాదు ముస్లింయువకుల నాయకులు. అరెస్టు చేయబడ్డారు.

మౌల్వీ హబీబొద్దీన్‌గారు

మహారాష్ట్ర జాతీయనాయకులలో నొకరు. కార్మిక నాయకులుగూడా. వీరిపైన వారెంటు ఉన్నది. వీరు రహస్యంగా ఉండి విప్లవ కార్యక్రమాన్ని నడుపుచున్నారు.

నాందేడులో ఐదు సంవత్సరముల క్రితం కార్మికులు సమ్మెచేశారు. అప్పుడు నైజాం పోలీసులు, కార్మికస్త్రీలను పురుషులను తిగవాడ్డిలోవేసి అతిక్రూరంగా వారిపై గుర్రాలను నడిపించి హింసించారు. లాఠీచార్జీగూడా చేశారు. వేలకొలది హిందూ–ముస్లిం కార్మికులకునైజాందౌర్జన్యాల అనుభవంబాగాఉంది. అప్పుడు పలువురు ముస్లిం కార్మికనాయకులను నిషేధించి నాందేడులో ఉండకుండా చేశారు. ఇప్పుడు ఆ నాయకులే నేడు నాందేడు ఉద్యమం నడిపిస్తున్నారు. బట్టలమిల్లుకార్మికుల సర్వవ్యాపితసమ్మె ఆరంభమైన ఈ సందర్భాన, కార్మికులు మతపాతిక నాయకులకు, పెట్టుబడిదార్ల గూండాలకు, నైజాం పోలీసులకు సరియైన జవాబిచ్చారు. ప్రభుత్వం తురాబిగారిని అరెస్టుచేసింది. మూసా, ఇబ్రాహిం, మరియు ఇతర నాయకులకొరకు పోలీసులు వెతుకుచున్నారు. కార్మికులు వారిని రహస్యంగా ఉంచారు.

గుల్బర్గాలో పోలీసులు మహమ్మదు జాఫరు, హుసేన్‌ఖాన్‌గార్లను అరెస్టుచేశారు.

ద్వారా మతకలహాలు రెచ్చగొట్టాలని చేసిన ప్రయత్నాలన్నిటిని భగ్నపరచారు. అక్కడ (కార్మికుల) మొదలగు ముస్లింలు సమ్మెపోరాటంలో ముందుండి నడుపుతున్నారు. సమ్మెకు పూర్వం పట్టణంలో ప్రబలిన మతకలహ వాతావరణం తగ్గిపోయింది.

సయ్యదు జవ్వాదురజ్వీ

హైద్రాబాదు యువకులు–ప్రఖ్యాత కార్మిక నాయకులు. వీరు ముషీరాబాదు ప్రాంతం కార్మికులలో చైతన్యంకలిగించి, వారిని సంఘటిత పర్చారు. ప్రభుత్వం వీరిని అరెస్టుచేసి పరిమితిలేని కాలంతో చెంచెల్‌గూడెము జైల్లో పెట్టింది. వీరిఅరెస్టుపై హైదరాబాదు కార్మికులు సమ్మెలు, ఊరేగింపులు జరిపారు. అభ్యుదయ రచయితల సంఘ అధ్యక్షులైన మీర్జా హైదర్‌హుసేన్‌గారు అరెస్టుచేయబడి సంగారెడ్డి జైల్లో ఇతర నాయకులతోపాటు ఉంచబడ్డారు.

గులాం హైదర్‌గారు, ఇంకా పలువురు ముస్లింనాయకులను అరెస్టుచేయుటకు పోలీసులు కుక్కలవలె రాత్రింబగళ్ళు వెంటాడుచున్నారు–కాని వీరందరు రహస్యంగా ఉండి ఉద్యమాలను నడుపుతున్నారు.

నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కార్మికోద్యమం

ఇంత పెద్దసంఖ్యలో ముస్లిం కార్మికులు విద్యాధికులు నేడు నైజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా, ప్రజాస్వామిక పోరాటములో పాల్గొని పెద్ద పెద్ద త్యాగాలు చేయుచుండతం, అకస్మాత్తుగా జరిగిన విషయం కాదు.

వర్ధిల్లాలలో, కార్మికోద్యమం, బహు

... యుద్దీన్ యూనియన్ ... ష్యక్షుడు ...

...ంది. చూస్తుండగానే ...గ్రెసు పతాకంక్రింద ...స్లిం కార్మికులు దోపి...దారులకు, ఐక్యంగా ... ఆర్థిక కోర్కెలకై ...కులు నైజాం ప్రభు...త్వ సంస్కరణలకు ...వ ఆరంభించారు. ...ట్రేడ్‌యూనియన్ కాం... సమావేశంలోనే ఈ ...స్కరణలను తిరస్కరి...త్వాన్ని కోరింది. ...కార్మికనాయకులు తమ ...కలసి, వ్యక్తిగత ...గాలగించి ప్రజా... విశ్వసించారు. ...కూలీలందరిలో ...పవలె ప్రాకింది.

... ముస్లింలు

...రైతుకూలీలేగాకుండా, ...జీవితం గడుపుచున్న ... వేలకువేలఉన్నారు. ... వీరికివేరే బ్రతుకు ... పెద్దకుటుంబాల ...పడుచున్నారు. నైజాం ...ఎనిగిపోయారు. తమ ... ఇతర ముస్లిమేతర ...య్యం. పక్షపాతానికి ... జీవిత పరిస్థితులను ...రారు. గుమాస్తాలని... ...బడినవి. ... గూడా ... రాజకీయ ... విద్యార్థులతో... ...ద్యాధికులను ముస్లిం ... పరిపాలనావిధాన గం... భవిష్యత్తు అంధకార...న్నది. నిరుద్యోగము ... బెదిరించుచున్నవి. ...దార్లు హిందూ ముస్లిం ...టున్నారు. నైజాం ...,ముస్లింల యిద్దరి... నేడు ఇద్దరి హృద...యంతో నిండియున్నవి. ...శృంఖలాలను తెంపు...

... కార్మికులు, మధ్య...లు, స్వాతంత్ర్య ... ముస్లిమేతర సోదరుల

... వ్యతిరేకంగా ... పోరాటం

... ముఖ్యంగాతెలంగాణా ...శవజీవితం ప్రజ్వలిల్లు...

మన్నది. తరతరాలనుండి అణచివేయబడిన రైతు,స్వాతంత్ర్యం,సౌఖ్యజీవితం, విద్యా,విజ్ఞానాలకొరకై లేచినిలబడ్డారు. ఆంధ్రమహాసభ ఎర్రపతాకంక్రింద జాగీర్దార్లకు, దేశ్ముఖులకు నైజాం నిరంకుశ ప్రభుత్వం ఇతర దోపిడీదార్లకు వ్యతిరేకంగా లక్షల సంఖ్యలో గల సంఘశక్తితో పోరాటం ఆరంభమైంది, ఈఉద్యమం గ్రామాలలోని బీద ముస్లింలను గూడా ఆకర్షించింది. వేలసంఖ్యల్లో ఆంధ్రమహాసభలో సభ్యులుగాచేరారు. హిందూ రైతు సోదరులతోపాటు వీరుగూడా హిందూ ముస్లిం జాగీర్దార్ల, బంజరుదార్ల దేశ్ముఖుల, జమీందార్ల పటేళ్ళ పట్వారీలదోపిడీ దౌర్జన్యాలక్రింద నలగిపోతున్నారు. దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. వీరికితినుటకు తిండిలేదు. కట్టుటకుబట్టాలేదు. మున్నుకొని బ్రతుకుటకు భూమీలేదు. ఎక్కువ భాగం బీదరైతులుగను వ్యవసాయ కూలీలుగను ఉన్నారు. ఎటూ దిక్కులేక, దౌర్జన్యపరుల క్రింద ఉద్యోగులుగా వుండి చాలీ చాలని జీతంతో కష్టకాలం గడుపుచున్నారు. ఆంధ్ర

రేకంగా న్యాయం, స్వాతంత్ర్యం కొరకు పోరాడుచున్నారు.

కాలెంల గ్రామం(సూర్యాపేటతాలూకా)పై రిజర్వు పోలీసులు దాడిచేసి అఘాయిత్యాలు చేశారు. అప్పుడు హిందూ రైతులతోబాటు ముస్లింరైతులు గూడా పోలీసు హింసకుల నెదిరించారు. ఈ పోరాటంలో ఇమాలు సాహెబు అనే రైతువీరుడు పోలీసులు కాల్చిన తుపాకిగుండుతో తీవ్రంగా గాయపడ్డాడు.

మల్లారెడ్డిగూడెం (హుజూరు నగరం తాలూకా)లో ఉన్న 100 ముస్లింరైతు, వ్యవసాయకూలీ కుటుంబాలు గ్రామ ఇతర హిందూ రైతులతోబాటు ఆంధ్రమహాసభ సభ్యులుగాజేరి గత రెండు సంవత్సరాల నుండి ధాన్య సేకరణలోని అన్యాయాలకు, లంచగొండి తనానికి, స్థానిక పటేలు పట్వారీల దోపిడీకివ్యతిరేకంగా పోరాటంజరిపారు. ఒకపర్యాయం ధాన్య సేకరణకై పుడ్ ఇన్‌స్పెక్టర్ వచ్చి ధాన్యంకొరకై ఇండ్లుసోదా చేయ ప్రయత్నించారు. మోషా ఉన్నదని

"కార్మికరాజా హిందువులయితే ముస్లింల పోరాటలంలేదా? మనలను బాధిస్తున్న నైజాముకు గూడ అందులకే ఎదిరించాలి" అని ప్రజలలోనుండి ముస్లిం యువకుడు ఉస్మాన్ వెంటనే జవాబిచ్చాడు. తన నాటకం సాగక మజ్లీస్ వక్కాడు తిరిగి పోయాడు.

వరంగల్లు జిల్లాలో

పాషామియాన్ బ్రాహ్మణ కొత్తపల్లి (మానుకోటతాలూకా, వరంగల్లుజిల్లా)గ్రామ రైతు నాయకుడు – గ్రామ బంజరుదారగు జానీమియాన్ దౌర్జన్యాలకు, దోపిడికి గ్రామ హిందూ – ముస్లింలు రైతులు గురియగుచున్నారు. రైతులకు నాయకత్వం వహించి పాషామియాన్ వీరోచితంగా పోరాటాలు నడిపి విజయాలు సాధించాడు. గ్రామంలో హిందూ – ముస్లిం కలహాలు పెంచి రైతుపోరాటాలను నాశనంచేయాలెనని బంజరుదారు ప్రయత్నించాడు. కాని పాషామియాన్ నాయకత్వాన గ్రామప్రజలు సాగనివ్వలేదు.

మొన్ననే బంజరుదారు తనరౌడీల పోలీసుల సహాయంతో పాషామియాన్‌ను అరెస్టు చేయించాడు. పోలీసులతో రౌడీలతో పాషామియాన్ను విపరీతంగాకొట్టించిహింసించాడు.

ముస్లిం ఉద్యోగస్తులు ప్రజలపై అఘాయిత్యాలు... పట్ల వ్యతిరేకత చర్యలు తీస్తుంటేవారు. ముస్లింలు, హిందువులతోబాటు ఐక్యంగా పోరాడారు. విజయాలు సాధించారు.

అల్లీపూరు, తిమ్మాపూరు (వరంగల్లు తాలూకా) గ్రామంపై ముస్లిం జాగీర్దారు హిందూ పెత్తందారు సమిష్టిగా దోపిడీ దౌర్జన్యాలు చేస్తుండేవారు. ప్రజలు ప్రతిఘటించి అన్యాయాలను లేకుండాచేసుకున్నారు. జాగీర్దారు ముస్లిం అగుటచే జరిగే పోరాటానికి హిందూ ముస్లిం స్వరూప మివ్వుటకు ప్రయత్నించాడు. ఇత్తెహాదుల్మసల్మీన్ ప్రజలలో తప్పుడు ప్రచారం చేశారు. ముస్లిం ప్రజలు యదార్థాలు తెలిసికొని జాగీర్దారు ఆటలు సాగకుండా చేశారు.

కొలనుపాకకు (భువనగిరి తాలూకా – నల్లగొండ జిల్లా) తురాయి యార్జంగు అనే పెద్ద రెవిన్యూ ఉద్యోగి జాగీర్దారుడు. అక్రమంగా భూమిసిస్తు పెంచాడు. జాగీరు గ్రామంలోని హిందూ–ముస్లిం రైతులందరు ఐక్యంగా జాగీర్దారుకి వ్యతిరేకంగా పోరాడి, సంవత్సరానికి మూడువేల రూపాయల పన్ను తగ్గించుకోడంలో విజయం సాధించారు. జాగీరు ఉద్యోగులు హిందూ ముస్లింలలో కలతలు పెంచుటకు ప్రయత్నంచేశారు. కాని లాభం లేకపోయింది.

ఇవి మచ్చుకొరకై యిచ్చిన సంఘటనలు మాత్రమే. ముస్లిం రైతులు తమ సోదర హిందువులతోబాటు జాగీరుదార్ల, దేశముఖుల, బంజరుదార్ల, పటేల, పట్వారీల అమానుష మధ్యయుగాలనాటి దోపిడీ విధానానికి, నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుచున్న గ్రామాలు వందలకొలదిగా నున్నవి. ఎన్నిటినైనా ఉదహరించవచ్చును.

నేడు నైజాం అవలంబించే "విభజించి పాలించు" నీతి అంతటా అపజయం పొందుచున్నది. సామ్రాజ్యవాదులు, దోపిడీదార్లగు జాగీర్దార్లు, పెట్టుబడిదార్లచేకల్పించబడిన భేదభావాలన్నియు హిందూ–ముస్లింల ఐక్యవిప్లవ పోరాటాల ధాటికి అగలేక పటాపంచలై పోవుచున్నవి. ఐక్యపోరాటాలు హిందూ ముస్లింల హృదయాలనుండి అపనమ్మకాలను పారదోలినవి. ఒకరిపై నొకరికి విశ్వాసాన్ని గాఢం చేసినవి; ఐక్య కార్యక్రమానికి పట్టుదలను పెంచినవి. నేడు సంస్థానంయొక్క మూలమూలయందు ఎర్రపతాకము రెపరెపలాడుచున్నది. వేలకొలది రైతు–కార్మికులు, హిందూ – ముస్లిం ఐక్యతా సందేశకులు, స్వాతంత్ర్య యుద్ధయోధులు, పెట్టుబడిదార్ల, జాగీర్దార్ల, దేశముఖుల, ఆంగ్లేయుల బలంతో నడిచి "నేను ఆంగ్లేయుల నమ్మకమైన స్నేహితుణ్ణి" అని చెప్పుకునే నైజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడుటకు ఈఎర్రపతాకంక్రింద సంఘటితమగుచున్నారు.

జాగీర్దారుల రాక్షసత్వానికి ఎదురుదెబ్బ

మహాసభ పోరాటాలలో వీరుగూడా పాల్గొన్నారు. పాల్గొనుచున్నారు. ఎన్నియో ప్రదేశాలలో ముస్లిం రైతు యువకులే పోరాటాలకు నాయకత్వం వహించి నడుపుచున్నారు.

అమరజీవి బందగీ సాహెబ్

కొన్ని సంవత్సరముల క్రితం బందగీ సాహెబు అనే ముస్లిం రైతు కామారెడ్డిగూడెం (జనగామ తాలూకా) వాస్తవ్యుడు విసునూరు రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా పోరాడుతూ వీరమరణం పొందాడు. 12 సంవత్సరాలు దేశ్ముఖ్ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడాడు. చివరకి దేశ్ముఖుకు ఇతన్ని జయించుటకు వేరే మార్గమేదీలేక ...సారాక హత్య చేయించాడు. జనగాం నల్లగొండ రోడ్డు ప్రక్కన కామారెడ్డి గూడానికి సమీపంగా ఉన్న ఆతని గోరీని హిందూ ముస్లిం రైతులు పూజిస్తున్నారు. జోహారు లర్పిస్తున్నారు. బందగీరక్తంతోతడిసిన భూమినుండి ఎందరో రైతువీరు లుద్భవించారు. నేడు బందగీ కుటుంబమంతయు ఎర్రజెండాక్రింద తమ గ్రామాల ఇతర హిందూ సోదరులతోబాటు ఐక్యంగా దేశ్ముఖు గుండాలకు, పోలీసు జులుంకు, తెల్ల నల్ల సైనిక హంతకులకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడుచున్నారు.

నైజాంమిలిటరీకి వ్యతిరేకంగా హిందూ–ముస్లిం రైతుల ఐక్యత

నైజాం సైన్యం, సైనిక శాసనం ఉన్న నల్లగొండ జిల్లాలో హిందూ – ముస్లిం రైతులు, బీదలు తమ ధన మానవంరక్షణ కొరకూ, తమ ధన మాన ప్రాణాలను రక్షించుకొనుటకు పోలీస్‌జులుంకు వ్యతి

ముస్లిం రైతులు ఆతన్ని ఇంట్లో కాలుబెట్టనీయలేదు. ఆంధ్రమహాసభ కార్యకర్తలు చూచి చెప్పితే నమ్మవలసింది, అంతే, ఇతరులెవరినీ ఇండ్లలోకి రానివ్వమని ఖచ్చితంగా చెప్పారు. ఆంధ్రమహాసభ కార్యకర్తలు హిందువులుగదా? వారినెట్లా ఇండ్లలోకి రానిస్తారు? అని పుడ్ ఇన్‌స్పెక్టరు ప్రశ్నిస్తే, "వారు మా బిడ్డల సమానులు" హిందువులైనా వారు కష్టాలు బోగొట్టుటకు రాత్రింబవళ్ళు కష్టపడుచున్నారు." అని జవాబు ఇచ్చారు. పుడ్ ఇన్‌స్పెక్టరు గత్యంతరంలేక ఆంధ్రమహాసభ కార్యకర్తలు యిచ్చిన రిపోర్టుతోనే సంతృప్తిపడిపోవలసివచ్చింది.

మస్తాన్‌సాహెబు అనుయువకుడు గ్రామ వాంపకులలో ఒకడు. ఇతనికి గ్రామముస్లిం రైతులకు తాలూకాయందలి ముస్లిం మత దురహంకారులు కొందరు "ఆంధ్రమహాసభ హిందువులసన్న, మీరుందగూడదు" అని దుర్బోధలు చేశారు. ఇప్పుడుగూడా చేయుచున్నారు. కాని వారేమాత్రంచలించటంలేదు.

మల్లారెడ్డిగూడెంపై మిలిటరీ దాడి చేసి రాక్షస కృత్యాలు చేసింది. ప్రజలు వీరోచితంగా మిలిటరీ రాక్షసుల నెదిరించి పోరాడారు. ముస్లిం రైతులుగూడా హిందూ రైతులతోపాటుపోరాడి మిలిటరీ అఘాయిత్యాలకు గురిఅయ్యారు.

కాని ప్రజలను అరెస్టు చేసేటపుడు అట్టి కొరడా చీలికలు కల్గించుటకు ముస్లింలెవరినీ పట్టుకపోలేదు. వెంటనే ప్రక్క గ్రామంలోని మజ్లీను వక్కాడు వచ్చి మీటింగు పెట్టాడు. హిందువులు మన నైజాంను కూలదోయుటకు యిదంతా చేస్తున్నారని, ఆంధ్రమహాసభలో చేరవద్దని ఉపన్యసించాడు.

తెల్దారుపల్లి (ఖమ్మంతాలూకా)కి అంజదు ...జాగీర్దారుడు ప్రజలను పీడించడం, దోపిడంలో సుప్రసిద్ధుడు. జాగీరు హిందూ ముస్లింరైతులు ఐక్యంగా ఎదిరించి విజయాలు సాధించారు. జాగీరుదారుడు హిందూముస్లిం రైతులలో ఐక్యతను నాశంచేసి మతకలహాలు కల్పించాలెనని ప్రయత్నించాడు. ఇతని మనుమడు ఖమ్మంతాలూకా ఇత్తెహాదుల్మసల్మీన్‌కు అధ్యక్షుడు ఇతనిసహాయంతో మజ్లిను పైనాయకత్వంయొక్క కరుణబొచ్చాడు. అభివృద్ధినిరోధకనాయకత్వం జాగీరుదారు సహాయానికి వచ్చింది. కుత్రిమ విచారణ జరిపారు. జాగీర్దారు నిర్దోషియనీ, హిందూ రైతులు ముస్లిం జాగీర్దారుకు అన్యాయం చేస్తున్నారని నిర్ణయించారు. ఖమ్మం పట్టణ ముస్లింలలో ప్రచారంచేసి రెచ్చగొట్ట ప్రయత్నించారు. జాగీర్దారు దౌర్జన్యాలను బాగుగా ఎరిగిన ముస్లింలను మోసగించలేకపొయ్యారు. తెల్దారుపల్లి ముస్లింరైతులే ఈ దుష్ప్రచారాన్ని గట్టిగా ఎదిరించారు.

ఇల్లెందుతాలూకా (వరంగల్‌జిల్లా) ఆంధ్రమహాసభ నాయకులలో కామ్రేడ్ సయ్యదు హుసేన్ ఒకడు – తాలూకా రైతులందరూ యితన్ని నాయకుడుగా గుర్తిస్తారు. తాలూకా అభివృద్ధినిరోధక మజ్లిసు ఇత్తెహాదుల ముస్లిమీను నాయకత్వం ఇతన్ని ఆంధ్రమహాసభనువదులుటకై పెద్దఒత్తిడితెచ్చింది. సాంఘిక బహిష్కారం చేయిస్తామని బెదిరించింది. దుష్ప్రచారంచేశారు. తాలూకా హిందూ రైతులతోబాటు ముస్లిం రైతులు, బీదలు సయ్యదుహుసేన్‌కు అండగా నిల్చారు. అభివృద్ధినిరోధకుల ఆటలు సాగలేదు.

... గార్ల జాగీరు (వరంగల్లు జిల్లా) మోతకజంగు అను పెద్దముస్లిం జాగీర్దారుది. ఇచ్చటి

డైరీలు, కేలండర్లు వెలువడ్డాయి

1947 సంవత్సరం జనవరి 1వ తేది ముందే ఆర్డర్లు యిచ్చినవారికి వి. పి. చేస్తున్నాము. ఆర్డర్లు పంపినవారు వెంటనే వి. పి. లు తీసుకోవాలి.

తొందరగా కావలసిన దగ్గర ప్రాంతాలవారు 31వ తేదీని బెజవాడవచ్చి తీసుకోవచ్చును.

డైరీ	1-0-0
కేలండరు (చక్కని చిత్రంతో)	0-8-0

ప్రజాశక్తిప్రచురణాలయం బెజవాడ

మిలిటరీదాడులు, అరెస్టులు, దోపిళ్లు, క్రూరహింసలు

నైజాం పరిపాలనలో నిత్యకృత్యాలు

(మా ప్రత్యేక విలేఖరి)

డిసెంబరు 13 వ తేదీన సూర్యాపేట తాలూకాకు చెందిన కుక్కడం, గాన్గుబండ కొత్తగూడెం గ్రామాలపై, 600 మిలటరీ దాడిచేసింది. 10 మందిని అరెస్టుచేసింది. ఇంతకుపూర్వం ఈగ్రామాలపైన మిలిటరీ దాడిజరిగిన తర్వాత జమీందారీ గూండాలదౌర్జన్యాలను ప్రజలు ఎదుర్కొని గూండాలకు బుద్ధి చెప్పారు. అందుకై కొంతోపకర్మాయం ఈ దాడి జరిగింది. ఈ దాడితర్వాత తిరిగి గూండాలు ప్రత్యక్షమయ్యారు. కామేపల్లి నర్సింహారెడ్డిగారి (నల్లగొండజిల్లా కమ్యూనిస్టు ముఖ్యనాయకులలో వొకరు) ధాన్యం దోచుటకు ప్రయత్నించారు. ప్రజలు 20 పుట్ల ధాన్యం రక్షించారు. రెండుపుట్లు గూండాలు దోచుకపోయ్యారు. గూండాలు కనబడిన వారినల్లా కొట్టారు.

డిసెంబరు 12 తేదీన హుజూరునగరం తాలూకాకు చెందిన పెందికల్లుకిన్నె మిలిటరీ దాడికి గురియై ఎన్నియోఇండ్లు దాగా దు వసులగొట్టి సోదాచేశారు. ఏమియు దొరక లేదు.

గ్రామంనందలి స్త్రీలందరు ఒకస్థలమున సమావేశమయి అత్మరక్షణకు సిద్ధమయ్యారు. మిలిటరీవచ్చి ఏమియుచేయలేక బాయిలుతిట్టి పోయారు. గ్రామగ్రంథాలయాన్ని వసులగొట్టి రెండువందలనిండా గ్రంథాలయ పుస్తకాలు విరిపుకపోయారు.

నల్లగొండ తాలూకా

నవంబరు 30 తేదీన చొప్పారం కానన గోడు గ్రామంపై 400 మిలిటరీదాడిచేసింది తాలూక్దారు దాడికి నాయకత్వం వహించారు. 16 మందిని విపరీతంగా కొట్టి 12 మందిని అరెస్టుచేశారు. ఒక సానుభూతి పరుడగు వర్తకుని దుకాణంలో రు 400 విలువగల సామాను. డబ్బు ఎత్తుకపోయారు.

డిసెంబరు 10 వ తేదీన వెల్లెముల గ్రామముపై 400 మిలిటరీవారి బయిగింది. జగన్మోహన్ రెడ్డి, గోపాలరెడ్డి (కార్యకర్తలు) గార్లను అరెస్టుచేసి విపరీతంగా కొట్టారు. క్రింద పడవేసి బూటుకాళ్ళతో తన్నారు. సానుభూతిపరులగు ఇద్దరు కోమట్లనుగూడా అరెస్టుచేశారు

మిలిటరీ తర్వాత దేశముఖులు సంఘాన్ని వదలమని ప్రజలపై ఒత్తిడి తెచ్చారు. కాని ప్రజలు నిరాకరించి బుద్ధిచెప్పారు.

జనగాం, భువనగిరి తాలూకాలు

జనగాంతాలూకా ఆంధ్రమహాసభ కార్యకర్తలగు శ్రీ కాశింగుల నారాయణరెడ్డిగారు అరెస్టు గావించబడ్డారు. కొలనుపాక (భువనగిరి) నల్లగొండజిల్లా అధ్యక్షులైన శ్రీ అరుట్ల రామచంద్రారెడ్డిగారి, మరి నలుగురు కార్యకర్తల ఇండ్లను సోదాచేశారు. ఇదేగ్రామంలో భారతీ గ్రంథాలయ పుస్త కాలు పత్రికలు వగైరా తీసుకవెళ్ళి పోలీసు స్టేషన్లో పెట్టుకున్నారు. భువనగిరి పట్టణంలోని ముగ్గురు ఆంధ్రమహాసభ కార్యకర్తల ఇండ్లు సోదాచేశారు.

మిత్రమండలి, ఆంధ్రమహాసభ ఆఫీసులు తాళాలు పగులగొట్టి సోదాచేశారు.

జమీందారీ గూండాలు.

ఆబ్కారీ జవానులవలె గీసేవాళ్ళ గెలలు కోశారు

అధికార్లు, విసునూరు దేశముఖు కుట్రవన్ని, గూండాల సైన్యాన్ని అబ్కారీ (ఎక్సైజు) ఉద్యోగులనుచేసి, దేవరుప్పుల, కామారెడ్డిగూడెం, కడవెండి, సీతారాంపురం గ్రామాలలో గీసే తాడిచెట్లగెలలు కోయించి వేశారు. అడిగేదిక్కులేదు. దీనివల్ల గౌండ్ల వారు కొన్నివేల రూపాయల నష్టమునకు పాలయ్యారు. ప్రభుత్వానికి వేలం డబ్బు ఏ పరిస్థితిలోనైనా చెల్లించుకోవలసిందేగనుక వీరి ఇండ్లు వాకిళ్ళు నష్టమైపోయే పరిస్థితి ఏర్పడింది.

తమకు వ్యతిరేకంగా గౌండ్లవారు ఈ సంవత్సరం వేలంలో పాడినందుకుగాను ఈ విధంగా విసునూరు రాక్షసుడు కసితీర్చు కున్నాడు.

కాంగ్రెసు పాలన క్రింది గ్రామాల్లో నైజాం మిలటరీ

లింగగిరిపరగణా (నందిగామతాలూకా) గ్రామాలు హుజూరునగరం గ్రామాలమధ్య ద్వీపముగానున్నది. గ్రామాలలో నైజాం కార్యకర్తలు రహస్యంగావున్నారనేసాకుతో నైజాం మిలటరీ పోలీసు ప్రవేశించి రాత్రనకా పగలనకా, ఎట్టిఅర్ధముచూపించకుండానే సోదాలు జేస్తున్నారు. ప్రజలను భయపెట్టుచున్నారు. ప్రజలు తమపైనగూడా హింసాకాండ జరుగునేమోయని భయపడి గ్రామాలు వదిలి పొలాలలో కాలం గడుపుచున్నారు. (ఉదాహరణకు లక్కవరం. అమరవరం గ్రామాలు).

కాంగ్రెసు బుకాయించుకొని కొందరు జమీందార్లు, వారిబొత్తులు నైజాం పోలీసుకు మిలటరీకి సహాయంజేస్తూ, నైజాంనుండి ఎవరూరాగూడదని గ్రామాలలోటంకువేయిస్తున్నారు వచ్చినవారిని వెళ్ళగొట్టుచున్నారు. తమ బంధువులవద్ద తలదాచుకొనుటకు వచ్చిన స్త్రీలనుగూడా ఉండనిచ్చుటలేదు. వెళ్ళలేని స్త్రీలనుండి లంచాలు దీసికొని ఉండనిచ్చి న్నారు. అమరవరం గ్రామం కుక్కల పిచ్చయ్య కూతుర్ని (నెలరోజుల చంటిబిడ్డ తల్లి) లంచం దీసికొని ఉండనిచ్చారు. అతని భర్తవస్తే పట్టిస్తామని భయపెట్టి వెళ్ళగొట్టారు.

(5వ పేజీ తరువాయి) తీసుకొచ్చారు. ఎర్రాపహాడ్ దేశముఖ్ జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి యెదుట హాజరు పెట్టారు.

అక్కడనుంచి మిలటరీ లారీలో సూర్యాపేట తీసుకువెళ్ళారు. 15 వ తేదీన పోలీసు అధికారులకు అప్పగించారు.

కందిరీగ - జలగ సామ్యం

అక్కడ తహశీల్దారు మా దగ్గరకువచ్చి "మీరెందుకు వచ్చారు? ప్రచారం చేయడానికి వచ్చారా?" అని ప్రశ్నించారు. "హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడైన రామానందతీర్థ అంతటి గొప్ప నాయకుడే ఇట్టివు వ్రాతలు వ్రాశారు. సూర్యాపేట, దేశముల విషయాలన్నీ అక్కడనున్నవన్నీ పచ్చిఅబద్ధాలు. దొంగ రిపోర్టు లిచ్చారు. ఆయనే వినబడితే చెప్పుతీసికొని కొడతాను" అన్నాడు.

"కందిరీగ వుండనుకోండి; అది ప్రాణి ఒక రక్తపుబొట్టు త్రాగుతుంది, కాని ఒక పెద్దకొడితేవచ్చిపోతుంది. నైజాంప్రభుత్వం యిలాంటిదే. జలగ రక్తాన్ని పీల్చుతూ ఎంతకూ వదలదు. మీ బ్రిటిష్ ప్రభుత్వం జలగలాంటిది" అని ఉదాహరణ చెప్పారు.

నల్లగొండ జైలు

సూర్యాపేటనుంచి నల్లగొండ తీసుకుపోయారు. అచట జైల్లో పెట్టారు

ఈ జైల్లో స్నానాలకు అవకాశమివ్వరు. ఒంటిగంటకు ఒక కుండ నీళ్ళు యిస్తారు. ఈలోగా కాలకృత్యాలకుకూడ నీళ్ళుకావలెను. వారివాలని భోజనం ముస్లిం హోటలునుంచి తెప్పించుతారు. మమ్ములను దేశముఖ్ రౌడీలు పట్టుకున్నప్పుడే మా సామానంతా కాజేశారు. వాటిలో పంచెలు, ఫౌంటెన్ పెన్ను, నోటు బుక్కులు, బ్యాటరీలైటు, మనీపర్సులు. 84 రూ. డబ్బువుంది. జైల్లో యిచ్చే రోజుకు 0-8-0 తిండి చాలకపోతే మేమే చెల్లించుకోవాలి. అందుకు మావద్ద డబ్బు లేకపోయింది.

ఈ లోగా మమ్ములను గురించి ఆంధ్రలో ఆందోళన జరుగుతోంది. పి. ఐ. డీలు కృష్ణాజిల్లా పోలీసు అధికారులతో సంప్రదించారు. ముస్లింలీగువారి విడ్దారణచేసికొని షేక్ ఎగ్బంగారిని 18 వతేదీన విడుదలచేశారు.

20 వ తేదీ శుక్రవారం కాంగ్రెసు ప్రచారదళం (1) వెంకటనారా (2) ...ప్పారావు (3) నత్యం (4) కృష్ణమూర్తిగార్లను అరెస్టుచేసి తెచ్చారు. మా పక్క సెల్లులో వుంచారు. వారిని విడుద... చేయవలసినదిగా స్థానిక కాంగ్రెసువాదు ...లైన నారాయణరెడ్డి (రామగిరి) బి. ఏ ... . బి. యల్; వెంకట్రామారావు బి. ఏ ... . బి. యల్ గార్లు వచ్చి పోలీసు అధికా...యా ...లతో సంప్రదించారు. 22 వ తేదీన దళాన్ని విడుదలచేశారు.

22 వ తేదీ ఆదివారం. అప్పటికి వారం రోజులనుంచి మాకు స్నానంలేదు. అసమ్మతిగా నిరశనవ్రతం ప్రారంభించాము. నన్ను విడుదల చేస్తామని హెడ్ కానిస్టేబులుతో సూర్యాపేటకు తీసుకువచ్చారు.

సూర్యాపేట సబ్ ఇన్‌స్పెక్టరు విడుదల అర్థములేదని నన్ను లాకప్‌చేశారు. డి.యస్. పి. వచ్చి విడుదలచేయమన్నారు. 23 సాయంకాలం కారులో ఎక్కించి గార్డుతో బ్రిటిష్ సరిహద్దులో వదలివేశారు. బగ్గయ్య పేటవచ్చి, అక్కడనుంచి 23 రాత్రి 1 గంటకు బెజవాడ చేరుకున్నాను.

మాతోపాటు రాయబారవర్గంలో వెళ్ళిన భోగాదుల రామారావుగారు యింకా నల్లగొండ జైలులోనే వున్నారు. జైలునిబంధలకు అసమ్మతిగా నిరాహారదీక్ష పూనారు. ఆ సోదరుని విడుదలకు ఆందోళనచేయడం మన ప్రజలందరి విధి.

ప్రభుత్వ అబద్ధప్రచారం

మమ్ములను నిరంకుశంగా అరెస్టుచేసిన దేశముఖ్ గూండా చర్యలను సమర్థించుతూ ఒక ప్రకటన చేసింది. మేమంతా కమ్యూనిస్టులమనియూ, ప్రజలే పట్టియిచ్చారనియు నిగ్గువిడిచి సాకులు చెప్పుతూంది. సంస్థానంలో మన తెలంగాణా సోదరులపై జరుగుతున్న హింసాకాండను బయటప్రజలకు తెలియకుండా దాచాలని దేశముఖులు, నైజాం ప్రభుత్వంకూడ విశ్వప్రయత్నంచేస్తున్నారు.

అందుకే వాస్తవ పరిస్థితులను ఆంధ్ర ప్రజలకు తెలియజేయాలని వెళ్ళిన మమ్ము జైల్లోపెట్టింది. దేశముఖ గూండాలు మమ్ము కొట్టారు, తిట్టారు. నైజాంప్రభుత్వం మేము ప్రముఖ సంస్థాన కమ్యూనిస్టు నాయకుల్ని కలసికున్నామని కల్లిబొల్లి ప్రకటనచేసింది. రామారావుగారిపై పార్టీప్రచారం చేయడానికి వచ్చినట్లు తప్పుడుకేసు పెట్టడానికి కుట్రలు పన్నుతున్నట్లు తెలుస్తూంది.

ప్రజల యమబాధలు

తెలంగాణా ప్రజలు నిజంగా మధ్యయుగం నాటి యమబాధలు పడుతున్నారు. నెత్తిమీద పిడుమీద, బండలుఎత్తడం, కొరడాదెబ్బలు నిత్యనైవేద్యాలు. దేశముఖులు ప్రజలచేత వెట్టిచాకిరీ చేయించుకుంటారు. ఇంకేగాము. పశులు, పక్షులు దేశముఖులకు ఉంపుడుకత్తెలను కుదిర్చిపెట్టాలట.

ఎర్రాపహాడ్ దేశముఖ్ ప్రతాపరెడ్డికి తన నౌకరుపై కోపం వచ్చిందట. శిక్షగా వానిని మిరపకాయల కొట్లో పెట్టి తాళం వేశాడట. 8 రోజులకు తెరిస్తే కొద్దిరోజులు బ్రతికి వాడు మరణించాడట.

గుంపెల గ్రామంలో ఒక పటేలు భార్య, పిల్లలున్నప్పటికీ, మరో వుంపుడు కత్తెను వుంచుకున్నాడు. ... ... తల్లి ... చేసి కుమార్తెను వుంచుకున్నాడని కూడ ప్రజలు చెప్పారు.

ఈ యమబాధలు, అవమానాలు సహించలేక చైతన్యం పొందిన ప్రజలు ఎదురుతిరుగుతున్నారు. వెట్టిచేయ నిరాకరించుతున్నారు. వారిని అణచడానికి నైజాం ప్రభుత్వం మిలిటరీని. పోలీసులను దేశముఖులకు సాయం పంపుకొంది. వారు చేస్తున్న హింసాకాండ, అవమానాలు వగైరా ఘోర చర్యలు కొంచిగా మాత్రమే పత్రికల ద్వారా మనకు తెలుస్తున్నాయి.

తెలంగాణా ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను, దేశముఖుల, నిజాం ప్రభుత్వం యొక్క దౌర్జన్యాలను బట్టబయలు చేయడం మన ధర్మం. ఈ నిరంకుశత్వాన్నుంచి తెలంగాణా సోదరులను రక్షించడం కూడా ఆంధ్ర ప్రజలందరి కర్తవ్యం. ఇందులో పార్టీ కక్షలు, భేదాలు తలపెట్టడం తగనివ్వం కాదు. మన కర్తవ్యాన్ని నిర్వహించడానికి ఆంధ్రులందరం శపథం చేదాము.

బానిస బుద్ధులు నేర్పే పాడు విద్యావిధానం పోవాలి

సామ్రాజ్యవాదుల కుట్రలనుచీల్చి స్వతంత్రం సాధించాలి

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి మహాసభలో ఐక్య నినాదాలు

గత సంవత్సరంనుండి ఆంధ్ర విద్యార్థులలో అపూర్వమైన సంచలనం కల్గింది. దేశంలో వివిధవర్గాలకు చెందిన ప్రజాసామాన్యము తమ నెదుర్కొంటున్న విషమ సమస్యలను పరిష్కరించుకోవడానికై ఏవిధంగా వీరోచిత పోరాటాలు సల్పుతున్నారో కల్లార చూచారు. బానిస విద్యావిధానం పనికిరాదనీ, ప్రజామంత్రివర్గాలు నూతన విద్యావిధానం ప్రవేశ పెట్టాలనీ, విద్యావ్యాప్తిని అరికట్టే డిటెన్షన్ విధానాన్ని రద్దుచేయాలనీ, విజ్ఞాన కేంద్రంగా ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పరచాలనీ సభలూ, సమ్మెలద్వారా తీవ్ర ఆందోళన జరిపారు. విద్యార్థుల పౌర పక్ష్య హక్కులను కాపాడుకొనే విధానం చర్చించడానికి, వివిధ ప్రజాపోరాటాలకు అన్నివిధాల సహాయపడడానికి కాకినాడలో యీ నెల 21, 22, 23 తేదీలలో ఆంధ్ర రాష్ట్ర విద్యార్థిమహాసభ జరిగింది.

ప్రతినిధుల సమావేశం

21 వ తేదీ ఉదయానికి అన్నిజిల్లాలనుండి సుమారు 400 మంది విద్యార్థి ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. ఇందులో 25 మంది విద్యార్థినులు. తెలంగాణానుండి ఎనిమిదిమంది విద్యార్థులసౌహార్ద్ర ప్రతినిధులు హాజరయ్యారు. 21 వ తేదీ ఉదయం ప్రతినిధుల సమావేశం ప్రారంభమయింది. మూడురోజులపాటు సమావేశాలు జరిగాయి. వివిధ సమస్యలమీదకూలంకషంగా చర్చించి తీర్మానాలు చేశారు. సమావేశాలకు అధ్యక్షత వహించడానికి "శ్రీ మేకా వట్టాభి రామయ్య (కాకినాడ) వి. గోపాలకృష్ణ (అనంతపురం), అనిశెట్టి సుబ్బారావు (విశాఖపట్టణం) వంక సత్యనారాయణ (పశ్చిమ గోదావరిజిల్లా) యమ్.పిచ్చయ్య (గుంటూరు) తల్లాప్రగడ సత్యనారాయణ (తూర్పు గోదావరి) శ్రీమతి యన్. సూన్రిగార్లతో ఒక 'ప్రెసిడియమ్' ఏర్పాటుచేసి, విద్యార్థి ఉద్యమ చరిత్రలో నూతన సాంప్రదాయం ఏర్పరచారు.

ప్రతినిధుల సమావేశాన్ని బెంగాలు విద్యార్థినాయకులూ, ప్రేగ్‌నగరంలో జరిగిన ప్రపంచ విద్యార్థిమహాసభకు భారత ప్రతినిధిగా వెళ్ళిన శ్రీ గౌతమ చటోపాధ్యాయ గారు ప్రారంభించారు.

తరువాత కార్యదర్శి వి. మధుసూదనరావు గారు మహాసభ జయప్రదంగా జరగాలని ఆశిస్తూ వివిధప్రముఖులు పంపిన సందేశాలు సభలో చదివి వినిపించారు.

గుంటూరు హిందూకాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వి. సుబ్బారావుగారు తన సందేశంలో యిలా అన్నారు: "మీ విద్యార్థి ఫెడరేషన్ చేసిన కృషిని హృదయపూర్వకంగా కొనియాడుతున్నాను. మీ ప్రయత్నాలన్నీ సఫలమగుగాక."

కాకినాడ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ పొన్నుస్వామి అయ్యంగారు స్వయంగా సమావేశానికి హాజరయి యీ విధంగా తన సందేశాన్నిచ్చారు.

"ఈ రోజు విద్యార్థులకూ, అధ్యాపకులకూ సహజంగా ఉండవలసిన సంబంధంలేకపోవడానికి, బానిస విద్యావిధానమే ముఖ్యకారణం. స్వాతంత్ర్యం మనకు బహుమానంగా రాదు. దాన్ని పోరాడి సాధించాలి

"ప్రస్తుత విద్యావిధానంలోఉన్న లోపాలను పోగొట్టడానికి మీరూ మేమూ కలసి కృషిచేద్దాం.

"విద్యార్థులలో ఏకాగ్రత పట్టుదల, క్రమశిక్షణ అవసరం. అప్పుడే మీరు మేయ దలచుకొన్న ఘనకార్యాలను చేయగలరు. మీలో రాజకీయంగా ఎన్ని భేదాభిప్రాయాలున్నా కలిసి ఐక్యతతో కృషిచేయండి.

"మళ్ళీ వచ్చే సంవత్సరం మీరు సమావేశం జరిపేటప్పటికి మిమ్ములను ప్రస్తుతం ఎదుర్కొనే ప్రతిబంధకాలలో చాలవరకు తగ్గుతాయని ఆశీర్వదిస్తున్నాను" అన్నారు.

తరువాత ఆంధ్రమహాసభ కార్యదర్శి శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రి, ఆంధ్రకమ్యూనిస్టు కమిటీకార్యదర్శి కామ్రేడ్ చంద్రశేఖరరావు మారేపుండి రామారావు, బి. గోవిందరావు, (హిందూ కాలేజి గుంటూరు) ని. ధర్మజ్ఞాని, (ఏ.సి. కాలేజి గుంటూరు) మురళీధరుడు (గుంటూరు హిందూకాలేజీ) ఎ.బి.వి. కృష్ణరావు, కె.వి. నరసింహంగార్లు (విజయనగరంకాలేజీ) యన్. ఏ. సలామ్ యం. యల్. ఎ. (గుంటూరు), వి. వి. హనుమంతరావు (శారదానికేతం గుంటూరు) మొదలగు విద్యావేత్తలు, ప్రముఖులూ మహాసభ జయప్రదం కావాలనీ కోరుతూ సందేశాలు పంపించారు.

విద్యార్థి ఉద్యమ నిర్మాతలలో ఒకరు 'స్టూడెంట్' పత్రికకు మేనేజరు అయిన కామ్రేడ్ గోల్వాలా అకాలమరణానికీ, ఇతర విద్యార్థి వర్కర్ల అకాల మరణానికి సానుభూతి తీర్మానంచేస్తూ వీరజోహారులర్పించారు. శ్రీ మాళవ్యాజీ, ఐర్యారి రామవాచారి, హెచ్. జి. వెల్సు మొదలగువారి మరణానికి సంతాపం తెలియజేశారు.

కార్యదర్శి రిపోర్టు

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వి మధుసూదనరావుగారు గత సంవత్సరం గుంటూరులో జరిగిన అఖిలభారత విద్యార్థిమహాసభ అనంతరం చేసిన కృషినిగురించీ, విద్యార్థులలోవచ్చిన అపూర్వ చైతన్యాన్నిగురించీ కార్యదర్శి నివేదిక సమర్పించారు. అందులో వివిధ ప్రజాసంస్థలతో పాటు విశాలాంధ్రకొరకు, ఆజాద్ హింద్ ఫౌజు నాయకుల విడుదలకొరకు, ఆగష్టు దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం మొదలగు దేశభక్తియుత ఆందోళనలో విద్యార్థులు విద్యార్థిఫెడరేషన్ యాజమాన్యమున ఎలా ఆందోళనచేసిందీ వివరించారు. స్కూళ్ళలో స్థానాలకొరకు కృష్ణ, అనంతపురం, పశ్చిమ గోదావరి జిల్లాలలో చేసిన ఆందోళననూ, బెజవాడ, గుడివాడ, గన్నవరం, తాడంకి, పునాదిపాడు మొదలగు ప్రదేశములలో పేరంటు అసోసియేషన్‌తో కలసి నూతన భవనాలను నిర్మించడానికి చేసిన కృషినీ, అనేక స్కూళ్ళలో విద్యార్థుల హక్కుల కొరకు నిరంకుశ విద్యాయాధికారులపై జరిపిన పోరాటాలను సమీక్షచేశారు. సంఘ సభ్యత్వం 11 వేలనుండి 13 వేలవరకు పెరిగిందని చెప్పారు.

తీర్మానాలు; చర్చలు

దేశభక్తియుతమైన విద్యావిధానం ప్రవేశ పెట్టుటకై విద్యావిధానంలో వెంటనే చేయవలసిన మార్పులను ఉదహరించుతూ, కాంగ్రెసు మంత్రివర్గం 4, 6 క్లాసులలో ఇంగ్లీషు తీసివేసినందులకూ, సెకెండరీగ్రేడ్ ఉపాధ్యాయులను తర్ఫీదుచేయుటకు జరుపుతున్న ప్రయత్నాలకూ అభినందనాలను తెలియజేశారు. విద్యావిధానంలో సామ్రాజ్యవాదుల పక్షమున్న బూ... పెరుగును సంపూర్తిగా తొలగించాలనీ, విద్యాలయాలలో విద్యార్థులకూ, వారి సంస్థలకూ సంపూర్ణ పౌరసత్వ హక్కుల నీయాలనీ, గవర్నర్లు విశ్వవిద్యాలయాధ్యక్షులుగా ఉండుట నిషేధించాలనీ, పాఠ్యగ్రంథాలలో సామ్రాజ్యవాదులను గూర్చిన పొగడ్తలనూ, భారత స్వాతంత్ర్యోద్యమ పోరాటాలను కించపరుస్తూఉన్న భాగాలనూ విసర్జించాలనీ, విద్యార్థులు రాజకీయాలలో పాల్గొనరాదనే నిషేధాన్ని వెంటనే రద్దుచేయాలనీ, గ్రాంటులు యిచ్చే విషయములో యూరపియన్ స్కూళ్ళకూ భారతీయుల స్కూళ్ళకూ పక్షపాతం చూపెట్టరాదనీ, ఇంగ్లీషు జాతీయగీతాన్ని మన పాఠ్యగ్రంథాలనుండి తక్షణమే తొలగించాలనీ కోరారు.

ప్రజాకంటకులు, జమీందారుల, ప్రజావ్యతిరేకుల అధికారం క్రింద నడుపబడు స్కూళ్ళను, కాలేజీలను ప్రభుత్వంస్వాధీనం చేసుకొని నడపాలి, విద్యాలయాలలోని అంటరానితనాన్ని నిర్మూలించాలి.

బహుళ విద్యావ్యాప్తికి వెంటనే నిర్బంధ ప్రాథమికవిద్య ప్రవేశపెట్టాలి. స్కూళ్ళను కాలేజీలను ఎక్కువచేయాలి. టెక్నికల్ విద్యాలయాలు విరివిగా స్థాపించాలి. స్త్రీలకు, వెనుకబడిన కులాలకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పరచి వారిలో విద్య, విజ్ఞానాలను పెంపొందింపజేయాలి. ఉపాధ్యాయుల వేతనాలను ఎక్కువచేయాలి. హైస్కూళ్ళలోనూ కాలేజీలలోనూ విద్యాబోధ మాతృభాషలోనే జరపాలి అనికూడా కోరారు.

రాజకీయ తీర్మానం

"నేటిపరిస్థితులనుండి మనదేశాన్ని రక్షించుటకు, సంపూర్ణ స్వాతంత్ర్యం పొందుటకు, హిందూ-ముస్లిం ప్రజా ఐక్యతతో కూడుకొన్న స్వాతంత్ర్యపోరాటమేమార్గమనీ, నేటి రాజ్యాంగనిర్ణయసభ భారతస్వాతంత్ర్య సిద్ధికి తోడ్పడదనీ," అనే నమ్మకాన్ని వెలిబుచ్చుతూ అట్టి స్వాతంత్ర్య పోరాటానికై దేశాన్ని సంసిద్ధం చేయుటకు విద్యార్థులంతా ఐక్యతతో కృషిసల్పాలని తీర్మానంలో విజ్ఞప్తి చేశారు. సామ్రాజ్యవాదుల కుటిల ప్రయత్నాలను భగ్నంచేస్తూ దేశంలో అభివృద్ధి చెందుతున్న విప్లవశక్తులకు సాయపడవలసినదిగా ఆ తీర్మానంలో తాత్కాలిక ప్రభుత్వాన్ని కోరారు.

మిత్రరాజ్యసమితిలో పాల్గొని వచ్చిన శ్రీమతివిజయలక్ష్మి ప్రతినిధి వర్గానికి ఆంధ్ర విద్యార్థుల తరఫున అభివందనలందజేశారు.

తెలంగాణా వీరులకు జోహారులు

తెలంగాణాలో అమలు జరుపుతున్న నైజాం నాజీ నిర్బంధాలను తీవ్రంగా ఖండించుతూ, తెలంగాణా ప్రజాపోరాటాన్ని అందరూ బలపరచవలసినదిగా కోరారు. తెలంగాణా పోరాటంలో వీరమరణంపొందిన స్వాతంత్ర్య యోధులకు ఆంధ్ర విద్యార్థుల తరఫున జోహారులర్పించారు.

విశాలాంధ్రను నిర్మించడానికి విద్యార్థులంతా ఇతర ప్రజాసంస్థలతోపాటు తీవ్రకృషి చేయవలసిందని కోరుతూ తీర్మానించారు.

ఆంధ్ర విద్యార్థిఫెడరేషన్, ఆంధ్ర యువజనసంఘముల సంయుక్త యాజమాన్యమున 'నవయుగ' అను మాసపత్రికను నడపడానికి తీర్మానించుతూ, ఇందుకు తోడ్పడిన అద్వైతం పరబ్రహ్మశాస్త్రిగారిని అభినందించారు.

విద్యార్థుల పౌరసత్వ హక్కులను హరించే ఆంధ్ర విశ్వవిద్యాలయ శాసనస్థ తీర్మానాన్ని ఖండించుచూ, వెంటనే ఉపసంహరింపుకోవలసిందిగా తీర్మానం చేశారు. దేశంలో తమ హక్కులకొరకు పోరాడుతున్న కార్మిక కర్షక పోరాటాలను, వీరోచిత పోరాటాలనుజరిపి విజయాలు పొందిన ఆంధ్రవిద్యార్థి యోధులను అభినందించారు.

అంతర్జాతీయ యువజన చిత్రప్రదర్శనం

మహాసభ సందర్భంలో అన్నదానసమాజ మందిరంలో, ప్రపంచంలో అన్ని దేశాల యువజనోద్యమాలు ఏవిధంగా అభివృద్ధి చెందుతున్నాయో తెలియజేసే చిత్రాలు, ప్రేగునగరంలో జరిగిన ప్రపంచ విద్యార్థి మహాసభ బొమ్మలు, వివిధదేశాల యువజన పత్రికలూ, యువజన పతాకాలూ, బాడ్జీలు ప్రదర్శింపబడ్డాయి, ఆంధ్రలో స్థానిక విద్యార్థిసంఘాలు నడుపుతున్న వ్రాత పత్రికలు, విద్యార్థులచే వ్రాయబడిన చిత్రాలు ప్రదర్శింపబడ్డాయి.

విద్యార్థిమహాసభా సందర్భంలో ఆంధ్ర విద్యార్థి వైజ్ఞానిక మహాసభను కూడా ఏర్పాటుచేశారు. 22 వ తేదీ సాయంకాలం శ్రీ వందాన్నుల ఆదినారాయణ శాస్త్రిగారి అధ్యక్షతను వైజ్ఞానిక మహాసభ జరిగింది.

మహాసభను ప్రారంభించుతూ శ్రీ కొండముది గోపాలరాయ శర్మగారు నాటకసాహిత్యాన్నిగురించి ప్రసంగిస్తూ "ఉత్తమ నాటకం ప్రజలలో మార్పు తీసుకురాగల శక్తిగలదై ఉండాలన్నారు" రష్యనురచయిత అస్ట్రోవిచ్ నాటకం జనసామాన్యాన్ని ప్రగతి ఉద్యమము వైపుకు మళ్ళించింది. నార్వే రచయిత ఇబ్సెన్ 'డోల్సు హౌసు' అనే నాటకం యూరప్‌లో మహిళా ఉద్యమాన్ని ప్రారంభించింది. మన నాటకాలు కూడా ప్రజా చైతన్యాన్ని పెంపొంద చేయడానికి, ప్రజలను కార్యోన్ముఖులను చేయడానికి ఉపయోగపడాలి, అందుకు తగినట్లు మన రచయితలు ప్రజాసామాన్యానికి అర్థమయే భాషలో వ్రాయాలి

అధ్యక్షులు ఆదినారాయణ శాస్త్రిగారు ఉపన్యసించుతూ "ప్రాచీన విజ్ఞాన సాహిత్యాన్ని తూలనాడటం కంటె ఆ రోజుల్లో సాహిత్యం ఆయారూపాలలో వెలువడిందని గ్రహించి మనం అభ్యుదయపథం తొక్కడం అవసరం. మన ఆంధ్ర సంస్కృతిపైకి విదేశాలనుంచి నేడు అనేక సంస్కృతులు వచ్చి పడుతున్నాయి. వాటిని చూసి మనం భయపడకూడదు. ఇంతకు ముందునుండే మనసంస్కృతి అనేక దేశాల సంస్కృతిని తనలో యిముడ్చుకొంటూ వచ్చింది. ఇప్పుడు గూడా ఆయా సంస్కృతులను గ్రహించి, జీర్ణంచేసుకొని వాటితో ఒక విశిష్ట ఆంధ్ర సంస్కృతిని నిర్మించాలి.

"మన ప్రజలు యిప్పుడున్న దారిద్ర్యంలో మనసార ఏడ్వడానికికూడా ఓపికలేని కంకాళాలుగా బ్రతుకుతున్నారు. అందుకే ఆర్థిక వ్యవస్థను మార్చే విజ్ఞానం, సంస్కృతి మనకు కావాలి."

(మిగతా 10 వ పేజీలో)

పెట్టుబడిదారీ విధానం పోతేనే ప్రజా విజ్ఞానం

ప్రజావిజ్ఞానం కోసం డబ్బులేదు, ప్రజలను అణచడానికి డబ్బు వుంది!

(1 వ పేజీ తరువాయి)

నూతన శాస్త్రవిజ్ఞానాన్ని మనం గ్రహించనిదే మనం దైనందిన జీవితంలో సుఖపడలేము. సులభశైలిలో అందరికీ అర్థమయేటట్లు శాస్త్రవిజ్ఞానాన్ని ప్రచురించాలి. ఈ ఆశయాలన్నీ యువకులయిన మీరు నెరవేరుస్తారని విశ్వసిస్తున్నాను" అని అన్నారు.

నూతనకార్యవర్గ ఎన్నికలు

23 వ తేదీ ఉదయం ప్రతినిధుల సమావేశంలో ఆంధ్ర విద్యార్థుల వీరోచితపోరాటానికి నాయకత్వంవహించి పోలీసు లాఠీచార్జీలకు గురియైన శ్రీ జగన్నాథరెడ్డిగారిని ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషను అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

వి. గోపాలకృష్ణ (అనంతపురం) గారిని ఉపాధ్యక్షులుగాను, వి. మధుసూదనరావు గారిని ప్రధానకార్యదర్శిగాను, ఆనిశెట్టి సుబ్బారావు (విశాఖపట్నం) మారెళ్ళ నరసింహారావు (కాకినాడ) గార్లను సహాయకార్యదర్శులుగాను మరి పదహారుమందిని కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకొన్నారు.

మ హా స భ

23 వ తేదీ సాయంత్రం 6 గంటలకు కాకినాడ టౌనుహాలు మైదానంలో ఆంధ్రరాష్ట్ర విద్యార్థిఫెడరేషన్ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ శ్రీ జి. జగన్నాథరెడ్డిగారి అధ్యక్షతను 22 వ మహాసభ జరిగింది. సభకు సుమారు మూడువేల ప్రజలు హాజరయ్యారు.

వివిధజిల్లాలనుండి వచ్చిన విద్యార్థి ప్రతినిధులతో కూడిన గొప్ప ఊరేగింపు వివిధ స్థానిక విద్యార్థి ఫెడరేషన్ బానర్లతో "బానిస విద్యావిధానం నశించాలి. "బ్రిటిష్‌సామ్రాజ్యవాదం నశించాలి." "నైజాం నాజీపాలన నశించాలి" "విశాలాంధ్రను నిర్మించాలి" అనే నినాదాలు దిక్కులు పిక్కటిల్లేటట్లు కాకినాడ పట్టణ వీధులగుండా సాగిపోయి సమావేశ స్థలానికి చేరుకొంది.

మహాసభ ఆవరణగేటుకు విద్యార్థిఉద్యమ నిర్మాతలు, బొంబాయిలో వీరమరణంపొందిన గోల్వాలా పేరు పెట్టారు. మరొక గేటుకు సామ్రాజ్యవాదుల దౌర్జన్యానికి గురిఅయి ప్రాణాలు విడిచిన కామ్రేడ్ పర్వతనేని వెంకటేశ్వరరావు పేరు పెట్టి, కాకినాడ విద్యార్థులు తమ వీరజోహారు అర్పించారు.

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు మహాసభను ప్రారంభిస్తూ ప్రస్తుత లోపభూయిష్టమైన విద్యావిధానాన్ని ఖండించుచూ సర్వతోముఖమైన అభ్యుదయ దాయకమైన విద్యావిధానం స్వతంత్ర రిపబ్లిక్‌లోనే సాధ్యమగునని తన నమ్మకాన్ని తెలియజేశారు.

ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న రాజ్యాంగ నిర్ణయసభను గురించి ముచ్చటించుచూ, "రాజ్యాంగ నిర్ణయసభ సఫలమయి మనకు సంపూర్ణ స్వాతంత్ర్యం లభించుతుందని నాకు నమ్మకంలేదు. బ్రిటిష్ ప్రభుత్వం, వారి తెల్లసైన్యాలు మనదేశాన్నుండి వైదొలగనిదే మనకు స్వేచ్ఛా వాతావరణంలేదు. అప్పటివరకు స్వాతంత్ర్యసిద్ధికి మనంచేసే ప్రయత్నాలను విఫలం చేయడానికి బ్రిటిష్ సామ్రాజ్యవాదులకుట్రలుపన్నుతునేఉంటారు. అందువలన హిందూ-ముస్లిం ప్రజాఐక్య బలంమీదనే మనం ఆధారపడాలి" అన్నారు.

తరువాత ప్రపంచంలో పెట్టుబడిదారీ విధానం నేడు ఎలా రాజ్యంచేస్తూ ప్రజలను దోచుకొని తినడానికి, మేధావులను, శాస్త్రజ్ఞులను ఎలా ఉపయోగించుకొంటున్నదో తెలియజేస్తూ "ఈ రోజున పెట్టుబడిదారీ విధానాన్ని నాశనంచేసి ప్రజారాజ్యం స్థాపించగలిగినది రష్యావిప్లవం ఒక్కటే" అని చెప్పారు. సోవియటు ఆర్థిక విధానం ప్రపంచంలో అభ్యుదయకారులంతా బలపరుస్తారని అన్నారు.

కారల్‌మార్క్సుకంటె మన గాంధీమహాత్ముడు తన అహింసాయుతమైన ప్రేమ సందేశంద్వారా ఒకడుగు ముందు వేశాడని నా విశ్వాసం, ఆయన విజయంపొందగలడని నాదృఢనమ్మకం. కాని యువకులైన మీ మీద నా అభిప్రాయాలకు రుద్దదలచలేదు, మీరంతా గాంధీజీ ప్రేమసందేశం ఆచరణ యోగ్యమా మార్క్సు కమ్యూనిస్టు సిద్ధాంతం ఆచరణయోగ్యమా అని చర్చించి నిర్ణయించండి. "యువకులైన మీరు రాజకీయంగా ఎన్ని భేదాభిప్రాయాలున్నా కలిసి ఐక్యతతో స్వాతంత్ర్యసిద్ధికి కృషిచేయండి. జనసామాన్యాన్ని అక్షరాస్యులుగా చేయండి. ప్రజల విజ్ఞానవికాసాలు పెంపొందజేయండి. అప్పుడు ప్రజలే నాయకులకు దారి చూపెట్టగలరని నా దృఢనమ్మకం."

బెంగాలు విద్యార్థి నాయకులు గౌతమ చటోపాధ్యాయుగారు ఉపన్యసించుచూ, అఖిలభారత విద్యార్థిఫెడరేషను అనుసరించే కార్యక్రమము వివరించి ఇలా చెప్పారు.

"బ్రిటిషు సామ్రాజ్యవాదులు మన ఐక్యబలమునకు భయపడి దేశంలో మతకలహాలను రెచ్చగొట్టి, మరికొంతకాలం మనలను విభజించి పాలించదలచారు.

క్రిందటి సంవత్సరం మన ప్రజలు జరిపిన ఐక్యపోరాటము వలననే సామ్రాజ్యవాదులు లొంగారు. కాని ఇప్పుడు మత కలహాలవలన బ్రిటిష్ సైన్యాలు లేనిదే దేశంలో శాంతి ఉండదనే స్థితికి మన నాయకులు రావడం శోచనీయం. విద్యార్థులే తమ విభేదాలను అవతలబెట్టి ఐక్యపోరాటానికి ప్రజలను ఆయత్తపరచాలి.

సామ్రాజ్యవాదులు మన దేశంలో అమలు జరిపే బానిసవిద్యావిధానాన్ని గురించి ప్రసంగిస్తూ "తాత్కాలిక ప్రభుత్వం వచ్చి ఇన్ని నెలలైనా రైల్వే సిబ్బంది జీతాలు పెంచగలిగింది కాని, నిర్బంధ ప్రాథమిక విద్యకు ప్లానులు వేయలేకపోయింది. మనని నిరంకుశంగా దోపిడీ చేసిన సివిల్ సర్వీసులకు పరిహారం యివ్వ ఆలోచిస్తున్నారుగాని, ఆర్థిక బాధతో కృంగి కృశించిపోతున్న మన ప్రాథమిక ఉపాధ్యాయులకు జీతాల పెంపుదల విషయం తలపెట్టడంలేదు. విద్యావ్యాప్తికి సామ్రాజ్యవాద ప్రభుత్వానికి డబ్బులేదుగాని, మన స్వాతంత్ర్య ప్రజాఉద్యమాన్ని క్రూరంగా అణచివేయడానికి హైద్రాబాదులో, అస్సాములో విమానాశ్రయాలు సైనిక కేంద్రాలు నిర్మించడానికైతే డబ్బు ఉంటుంది."

తరువాత తెలంగాణమునుండి వచ్చిన విద్యార్థి అచ్చటి మిలటరీదాడులు రైతాంగం యొక్క వీరోచిత ప్రతిఘటన వివరించిచెప్పి పోరాటం ఆంధ్రుల సహాయాన్ని అర్థించారు.

వైజ్ఞానిక ప్రదర్శనాలు

రాత్రి పదిగంటలకు కృష్ణా విద్యార్థి దళం వారిచే "ఇదిమనదేశం" అనే ఛాయాచిత్రాన్ని ప్రదర్శించారు.

గుంటూరు దళంచే "క్విట్ కాశ్మీరు" సంయుక్తరాజ్యసమితిలో మార్షల్ స్మట్సును విచారణచేయుట, ప్రదర్శించబడింది. ఇంకా విశాఖవారిచే "ఇంటి గుట్టు" అను నాటిక, గోదావరి దళంవారిచే "దేవాలయప్రవేశ విచారించుట" ఉప్పుగుండూరు బాలసంఘంచే చిట్టగాంగ్ విప్లవవాదులపైన "దేగ్రా" చరిత్ర బుర్రకథగాను చెప్పబడెను. మహాసభ జయ జయ ధ్వానమధ్య ముగిసింది.

మిత్రరాజ్య సమితిలో భారత - రష్యా దేశాల మైత్రి

శ్రీమతి విజయలక్ష్మి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 21

మిత్రరాజ్యసమితి సమావేశంలో తన అనుభవాలను వివరిస్తూ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఈనెల సాయంత్రం "కాన్‌స్టిట్యూషన్ క్లబ్బు" (రాజ్యాంగనిర్మాణసభ సభ్యుల కోసం ప్రత్యేకంగా తెరువబడిన క్లబ్బు) లో ఉపన్యసించింది. భద్రతాసంఘ సభ్యత్వం పోటీలో ఇండియా ఓడిపోవడం గురించి చెబుతూ ఇలాఅంది.

"ఈపోటీసందర్భంలోనే వీటో అధికారం యొక్క అవశ్యకతను నేను స్పష్టంగా గుర్తించ గలిగాను. భద్రతా సంఘంలో వోటింగు ముఠా పద్ధతుల్లో జరుగుతూంది. (బ్రిటన్, అమెరికాలు, వాటిచేతికింద ఉన్న దేశాలూ ఒకముఠాగా ప్రవర్తిస్తున్నాయి) దీనిని తెలుసుకున్న తరువాత, అగ్రరాజ్యాలకు వీటోఅధికారం ఉండాలని, సోవియటు ఎందుకింత పట్టుదలతో ఉందో మొదటిసారిగా నాకు అర్థమైంది. భద్రతాసంఘ సభ్యత్వ ఎన్నికలలో ఇండియాకు 13 వోట్లు మాత్రమే రావడానికి కారణం, సైనికమయిన ముఠా వోటింగే."

"వోటింగు రహస్యంగా జరిగింది కాబట్టి ఇండియాకు ఎవరు వోటుచేశారో చెప్పలేం. కాని, ముఠావోటుదార్లలో చాల ఎక్కువమంది మాకు వ్యతిరేకంగా వోటు చేశారని వేరే చెప్పనక్కరలేదు.

ఇండియాను బలపరుస్తూ సోవియటు ప్రచారం చేసింది

"అనేక పాశ్చాత్యదేశాలు ఇండియాను బలపరచాయి. ఇండియా ప్రతినిధులు చెప్పడానికి సంకోచించినవాటిని కూడా ఆదేశాల ప్రతినిధులు చెప్పారు. ముఖ్యంగా పోలెండు ప్రతినిధులు ఉత్సాహపూరితంగా మాట్లాడటం నన్నాశ్చర్యపరిచింది.

"సమితిలో అందరికన్నా ముఖ్యంగా స్లావ్ దేశాలు (సోవియటు, యుక్రైన్, వైట్ రష్యా, పోలెండు, యుగోస్లావియా, చెకోస్లోవేకియా) ఇండియాను ఎక్కువగా బలపరిచాయి. సోవియట్ మరీ పట్టుదలతో బలపరిచింది. తాను బలపరచడమేకాకుండా, ఇండియాను గెలిపించడానికి ఇతరప్రతినిధుల సహాయాన్ని పొందడంకోసం ప్రచారంకూడా చేసింది.

టర్కీ ధోరణి

"ఒక్క టర్కీ మినహా తూర్పు దేశాలన్నీ సహజంగా ఇండియాను బలపరిచాయి. యూరప్ సంగతిగాని, ఆసియా సంగతిగాని తమకక్కరలేదనీ, సమితిలో తమ కుర్చీలను ఆక్రమించడానికి మాత్రమే ఉన్నామని టర్కీ ప్రతినిధులు స్పష్టంగా చెప్పారు" అని విజయలక్ష్మిపండిట్ వివరించింది.

ఇంగ్లీషు దేశాల కపటవేషం

బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా మొదలైన ఇంగ్లీషు దేశాలు ఇండియాపట్ల ప్రవర్తించిన తీరును వివరిస్తూ విజయలక్ష్మి ఇలా చెప్పింది:

"మాట్లాడితే ఈ దేశాల ప్రతినిధులు మిత్రరాజ్య సమితిలో ఇండియా స్వతంత్ర దేశంగా పాల్గొంటూందని చెప్పేవారు. పరిశీలించి చూడగా, ఆచరణలో తాము ఇండియాను వ్యతిరేకించడాన్ని కప్పిపుచ్చుకొనడానికే అలా చేస్తున్నారని స్పష్టమయింది.

"ముఖ్యంగా బ్రిటిష్ ప్రతినిధులు మేము తలపెట్టిన ప్రతి ప్రయత్నాన్నీ విచ్ఛిన్నం చేయడమే పనిగా పెట్టుకున్నారు. ఆ పని పైకి కనబడకుండా చాల తెలివిగా చేసేవారు.

"ఉదాహరణకు రాజకీయ కమిటీలోవారు ఇండియా స్వతంత్రదేశం అని ఉపన్యాసం ప్రారంభించేవారు. తర్వాత, చల్ల చల్లగా ఇండియాలో అంతఃకలహాలపైనా అంతరాయితనంపైనా ఉపన్యాసం పల్లించేవారు. చివరకు ఇండియా అంటే కీచులాటలతోను, మైనారిటీల పీడనతోను అల్లకల్లోలంగా ఉన్న దేశమనే భావం, సభ్యులలో కలిగించడానికి ప్రయత్నించేవారు. ఆ ధోరణితో కొంత దూరంపోగి, ఇండియా ప్రతిపాదనలను వ్యతిరేకించేవారు. ఇదీ వారి ప్రవర్తన తీరు.

"మొదట్లో ఈప్రచారం మాకుకొంత ఇబ్బంది కలిగించినా, చివరకది మమ్మల్నేమీ చేయలేకపోయింది. ఇండియాస్వతంత్రదేశం కాకపోయినా, ఇండియాలో స్వతంత్ర భారత ప్రజాభిప్రాయాలను మేము వెల్లడిస్తున్నామనేభావాన్ని, సభ్యుల్లో కలిగించ గలిగాము. వెనకటి ఇండియా ప్రతినిధి వర్గాలతో పోల్చి చూచినవారికి, మా నిజాయితీ స్పష్టమయింది" అని విజయలక్ష్మి చెప్పింది.

పత్రికల జాతీయ విరుద్ధధోరణి

ఈ సందర్భంలో మన జాతీయ పత్రికలవలంబించిన ధోరణి, చాలా శోచనీయంగా వుంది. సామ్రాజ్యవాద ప్రచారక సంస్థ, రాయిటరు చేసిన సోవియట్ వ్యతిరేక ప్రచారాన్ని, యివి అప్యాయంగా స్వీకరించాయి. భారతదేశానికి అనుకూలంగా రష్యా ఓటు చేయ్యలేదని రాయిటరు సృష్టించిన దొంగ వార్తను, మన జాతీయపత్రికలు దిగమింగి సోవియట్ వ్యతిరేకతను ప్రచారం చేసే శీర్షికలతో, ప్రకటించాయి. కాని శ్రీమతి విజయలక్ష్మిపండిట్ ఉపన్యాసం, మనకు మిత్రులెవరో శత్రులెవరో స్పష్టపరచింది.

ఈఉపన్యాసాన్ని ప్రకటించడంలోకూడా మన జాతీయ పత్రికలు — ముఖ్యంగా "ఆంధ్రప్రభ" "ఆంధ్రపత్రిక" — ఆత్మశుద్ధితో ప్రవర్తించలేదు. భారతదేశాన్ని బలపర్చడంలో రష్యా ఎక్కువ పట్టుదల చూపిందనీ, అంతేకాకుండా భారతదేశాన్ని గెలిపించడానికి, యితర దేశాల ప్రతినిధులలో ప్రచారంకూడా చేసిందనీ వున్న భాగాల్ని యీపత్రికలు కత్తిరించివేశాయి.

పీడితప్రజలకు అండఅయిన సోవియట్ దేశం మనకుచేసిన ఉపకారాన్ని ప్రకటించకపోవడమూ, మన శత్రువులైన బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రచారకసంస్థ అయిన రాయిటరు సోవియటు వ్యతిరేక విష ప్రచారాన్ని కళ్ళుమూసుకొని మింగివెయ్యడమూ, మన జాతీయ పత్రికలకుతగదు. ఇది ఆత్మశుద్ధిగల వారు చేసేపనికాదు. దేశభక్తి గలవారు చేసేపనికాదు.

జమీందారీ దురంతాలను ఐక్యంగా ప్రతిఘటించాలి

కౌలుదార్లను భూములనుండి వెళ్లగొట్టడం నిరోధించాలి

రైతుల మధ్య స్పర్థలకు తావీయరాదు

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యవర్గ తీర్మానాలు

బ్రహ్మాండమైన జమీన్‌రైతు పోరాటాలు జరుగుచున్న సమయంలో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యనిర్వాహకవర్గం నిడదవోలులో సమావేశమైంది. పశ్చిమ గోదావరిజిల్లాలో, ఈ పోరాటాలు ఉధృతంగా జరుగుచున్న కానూరులంక, కలవలపల్లి, ఎర్నగూడెం మున్నగు గ్రామాలకు నిడదవోలు కేంద్రం. కార్యవర్గ చర్చలలోను, తీర్మానాలలోను ఈ పోరాటప్రభావంబాగా కనిపిస్తుంది. నూతన జీవితానికై, వ్యావసాయక సంస్కరణలకై పోరాడుచున్న జమీన్‌రైతులకు కవులుదార్లకు కూలీలకు కర్తవ్య ప్రబోధమును చేస్తూ వివిధ తీర్మానాలు గావింపబడినవి తీర్మానాలలోని ప్రధాన భాగాలను క్రింద ప్రకటిస్తున్నాము.

సభలో మొదట, కామ్రేడ్ గారపాటి రాజారామమోహనరావు, (నాయుడుగూడెం) కామ్రేడ్ అల్లూరి సోమరాజు(గుడిమెళ్ళంక) కామ్రేడ్ కామినేని శ్రీకృష్ణగార్ల ఆకాలమరణాలకు విచారిస్తూ వారి కుటుంబములకు సానుభూతి తెలియజేశారు.

జమీన్ రైతుల పోరాటాలు

ఆంధ్రదేశంలో అనేక ప్రాంతాలలో ఈనాడు జమీందార్లు, అగ్రహారీకులు, మొఖాసాదార్లు, భూస్వాములు రైతులపై సాగించిన దాడికి వ్యతిరేకంగా పోరాటములను సాగిస్తున్న రైతులను, కూలీలను ఈ సంఘమువారు అభినందిస్తున్నారు. చల్లపల్లి, ఎలమర్రు, మీర్జాపురం, వుయ్యూరు, మందపా, తలతంపర, విజయనగరం, పిఠాపురం, తిరువూరు, కలవలపల్లి, ఎర్నగూడెం, పెద్దాపురం మున్నగు ఎస్టేటులలో రైతులనూ, కౌలుదార్లనూ భూములనుండి తొలగించుటకూ, పంటచెర్వుల నీటినిపోగొట్టుటకు, అక్రమశిస్తులను వసూలుచేయుటకు, వెట్టిచాకిరిని సాగించుకొనుటకు చేసే దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఈ పోరాటములు సాగుచున్నవి. రైతులలోనూ, కూలీలలోను కలిగిన ఇట్టి నూతనచైతన్యంపట్ల ఈ సంఘంవారు హర్షిస్తున్నారు.

రైతుల కర్తవ్యం

పిమ్మట మంత్రివర్గం అవలంబించే రైతాంగ వ్యతిరేకధోరణిని విమర్శిస్తూ, తీర్మానంలో రైతాంగమునకు ఈ క్రింది హెచ్చరిక గావింపబడింది.

"రైతులను, కౌలుదారులను, కూలీలను వారు సాగుచేసుకుంటున్న పట్టాభూముల నుండి గాని, కౌలుభూములనుండిగాని, లంకలనుండిగాని, స్వంత కమతము అనబడి రికార్డులలో సృష్టించబడినప్పటికీ అట్టి భూములనుండి గాని తొలగించే జమీందార్ల ప్రయత్నాలను నిరోధించాలి.

"నేడు తమ సాగులోనున్న భూముల నుండి ఏరైతు, కౌలుదారు, వ్యవసాయకూలి తొలగరాదు. జమీందారు గావించే అన్ని రకాల భూముల అమ్మకాలను వ్యతిరేకించాలి.

" ఈనాడు జమీందార్లు అగ్రహారీకులు, వగైరాలు వసూలుచేసే హెచ్చుశిస్తులు అక్రమం గనుక జమీందారీపద్ధతి రద్దుఅయ్యేలోగా రైత్వారీ ప్రాంతాలలోని శిస్తులకన్నా ఎక్కువశిస్తులు వసూలుచేయరాదని ఆందోళనచేయాలి. పోరంబోకులు, స్వంతకమతం భూమిపేరిట హెచ్చుగా వేయబడిన అక్రమశిస్తులు స్వంత బావులక్రింద రెండవకారు శిస్తులు, ఆకాశవాయువు సాగులపై శిస్తులు మొదలగు ఇతరఅక్రమశిస్తులను తొలగించుకొనేందుకై కృషిచేయాలి.

" పాడుపడిన చెరువులను తామే మరమ్మతులుచేసి, [illegible] కిస్తులలో ముదరాగా వాడుకొనుటకు కలెక్టరుద్వారా ప్రయత్నించాలి.

చెరువులలో నీటిని తీసివేయుటను నిరోధించాలి. చెరువు గర్భాలను సాగుకు పంటలు వేయుటకు ఈయనీయరాదు.

" అడవులను నిర్మూలనం చేయటాన్ని బినామీపట్టాలపై ఈయటాన్ని అటకాయించాలి.

" అడవులలో వుచితంగా పశువులను మేపుకొనుటకు, కలప, కట్టె, కంప, ఆకు మున్నగునవి వుచితంగా తెచ్చుకొనుటకు వున్నహక్కులను కాపాడుకోవాలి.

" ఈ పైహక్కులను నిలబెట్టుకొనుటకూ సాధించుకొనుటకూ తమ సంఘబలాన్ని వృద్ధిగావించుకోవాలనీ. రైతులను కూలీలను హెచ్చరించుచున్నారు."

కౌలుదార్లపై భూస్వాముల దాడినిగూర్చి

భూస్వాములు, జమీందార్లు వగైరాలు కౌలుదార్లను భూములనుండి వెళ్ళగొట్టుటకు గావించే ప్రయత్నాలను విరసించిన పిమ్మట తీర్మానంలో ఈక్రిందివిధంగా విజ్ఞప్తి గావించబడినది.

"ఈ సంవత్సరం జమీందార్లు, భూస్వాములు కౌలుదార్లపై సాగిస్తున్న దాడిని ఎదుర్కొంటున్న వేలాది కవులుదార్లకు ఈ సంఘం అభివందనా లర్పిస్తోంది. ఇకముందు ఈ దాడిని అన్ని ప్రాంతాలలోని కౌలుదార్లు ఎదుర్కోవాలి. తద్వారానే కవులుదార్లు తమ హక్కులను సంపూర్ణంగా రక్షించుకోగల్గుతారు. కవులుదార్ల ఆందోళన ప్రతిఘటన ఎంత తీవ్రంగా వుంటుందో దాన్నిబట్టే భూస్వాములు, జమీందార్లు లొంగివస్తారు. కాంగ్రెసు మంత్రివర్గం కదిలి కౌలుదార్ల రక్షణకు పూనుకొనేటట్లు చేయవచ్చును. అందుచేత రాష్ట్రములో వున్న కౌలుదార్లందరూ, వారు సాగుచేసుకుంటున్న భూములనుండి తొలగించటానికి జమీందార్లు, ధనిక భూస్వాములు, యీనాందార్లు గావించే కుటిల మార్గాలను, దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కోవలసిందిగా హెచ్చరించుచున్నాము.

"కౌలుదార్లు పోరాడేది రైతాంగముపైగాదు. జమీందార్లు, పెద్ద భూస్వాములు ఈనాందార్ల పైననే. 50 ఎకరాల మాగాణి, తత్తుల్యమైన మెట్టభూమికి లోపుకల్గియున్న రైతులుస్వయంగా వ్యవసాయం చేయదలిస్తే చేసుకోడానికిఅవకాశం ఉండేటట్లు ప్రభుత్వం కౌలుదార్ల రక్షణచట్టం గావించాలని ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము తీర్మానించింది. అందుచేత 50 ఎకరాలలోపు రైతులు తమ భూములకు భంగంకల్గుతుందనే భయభ్రాంతులతో తమ భూములనుండి కౌలుదార్లను తొలగించవద్దని ఈకమిటీవిజ్ఞప్తిగావిస్తోంది. 50 ఎకరాలలోపు రైతులు తాము కవులకిచ్చిన భూములను స్వంతంగా సాగుచేసుకోదానికికోరే విషయంలో, రైతాంగానికి కవులుదార్లకుమధ్య తగాదాలు రాకుండా తీవ్రకృషి చేయాలని రైతుసంఘాలన్నిటిని యీ కమిటీ హెచ్చరిస్తోంది."

బంజరుభూముల సాగు

బంజరుభూములను గూర్చిన తీర్మానంలో జమీందార్లు, ప్రభుత్వం ఈభూములను సాగుకివ్వకుండా వుండటం, ఇచ్చినా పెద్దభూస్వాములకో, సంస్థలకో, లేక రాజకీయబాధితుల పేరుతో కొలదిమందికో ఇవ్వటం మున్నగు విషయాలను తీవ్రంగా విమర్శించిన పిమ్మట కమిటీ ఈ క్రింది విజ్ఞప్తిని గావిస్తోంది.

"రాష్ట్రంలో జమీందారీ, రైత్వారీ ప్రాంతాలలో వున్న బంజరు భూముల నన్నిటిని పేదరైతులకు, వ్యవసాయకూలీలకు, భూమిగాని, ఇతరవృత్తులుగాని లేనిమాజీసైనికులకు ప్రభుత్వం మంజూరు చేయాలి. ఆభూములను వెంటనే సాగులోనికి తెచ్చుటకై అవసరమగు పెట్టుబడిని పెట్టాలి; జలాధారాలను నిర్మించాలి; ట్రాక్టర్లను సప్లయిచేయాలి, ఎరువులు మున్నగువాటిని చవుకగా సప్లయిగావించాలి.

"అధికాహారోత్పత్తి స్కీముక్రింద సాగు చేసిన భూములను సాగుజేయుచున్న వారికే పట్టాలపై యిచ్చివేయాలి.

"ఈనాడు ఫీల్డు లేబరు కోఆపరేటివ్ సొసైటీలు, జెనెంటు సొసైటీలు, మున్నగువాటి సాగులోవున్న వేలం లంకభూములైన జిరాయితీ లంకభూములైనా, రిజర్వు భూములైనా, ఇపుడు సాగుజేయుచున్న వారికే శాశ్వతంగా తరం శిస్తులపై పట్టాలివ్వాలి. లంకలను వేలం వేయుటను మానాలి.

"పబ్లిక్ సంస్థలకు ధనమును గ్రాంటుగా ఈయవలెనేగాని, భూమినీయరాదు. ఇదివరకే గ్రాంటుచేసిన భూములను వాటిని సాగుచేస్తున్న పేదరైతులకే యిచ్చివేయాలి.

"రాజకీయ బాధితులకుకూడా వారు పేదరైతులు, వ్యవసాయకూలీల కుటుంబాలకు చెందివుండి, స్వంతసేద్యం చేసుకొనేవారైతే, ఇతరులకువలెనే వారికి భూములను మంజూరు చేయవలెనేగాని వారికి ఇతరవిధాల గ్రాంటు చేయగూడదు "

రైతులకు హెచ్చరిక

ఈ సందర్భంలో రైతులకు, కూలీలకు ఈ క్రింది హెచ్చరిక చేయబడింది.

" బంజరుభూములను భూస్వాములు, వ్యవసాయేతరులు ఆక్రమించుకోకుండా నిరోధించాలి.

"తాము సాగు చేస్తున్న వేలం లంకలు మున్నగువాటిని యికముందు తరంశిస్తుపై తమకీయివ్వాలనీ ఆందోళనచేయాలి.

"తాము సాగుచేస్తున్న భూములకు పట్టాలు కోరాలి. వాటిపై తరం శిస్తు మాత్రమే విధింపబడునట్లు ఆందోళనచేయాలి.

"ఈ సంవత్సరమే బంజరు భూములన్నింటినీ సాగులోనికి తెచ్చుటకు తీవ్రకృషి చేయాలి.

" మాజీసైనికులకై ప్రత్యేకించిన భూములను ఇదివరకు సాగులో లేనివాటిని మాజీ సైనికుల కిచ్చి రాబోవు సంవత్సరమే సాగులోనికి రాబడునట్లుగా ఆందోళన చేయాలి. ఈ భూములను ఇతరులకు గ్రాంటు చేయనీయరాదు.

"అడవులలో నిరుపయోగమై సాగుకు లాయకుగావున్న రిజర్వు, అన్‌రిజర్వు అడవి భూములను ఆప్రాంతాలవ్యవసాయకూలీలకు సాగుకీయునట్లు ఆందోళనజేయాలి."

ఇతర తీర్మానాలు

రాష్ట్రంలో ప్రజా పోరాటాలయెడ మంత్రివర్గం అవలంబించే దృక్పథమునకు తీవ్ర అసమ్మతిని తెల్పుతూ, నిర్బంధ విధానమును మానవలసినదిగాకోరుతూ తీర్మానించబడింది,

ఉత్పత్తి కొనుగోలు సహకార సంఘాల సందర్భంలో అధ్యక్ష కార్యదర్శులు లోగడ చేసిన పత్రికా ప్రకటనే తీర్మానంగా ఆమోదించారు.

ధాన్యమునకు కనిష్ఠధర లేకపోవుటచే ధాన్యం వ్యాపారులు రైతులకు తక్కువ ధరలు యిస్తున్నారు. కాబట్టి, 2 వ రకం వడ్లకు, పుట్టివడ్ల బస్తా 13 రు 11 అ కనిష్ఠ ధరగా నిర్ణయించవలసినదనీ, ఆ ప్రకారం యితర ధాన్యాలకుకూడా కనిష్ఠధరలను నిర్ణయించవలెనని తీర్మానించబడింది.

జనుములు, పప్పులు, బట్టలు మున్నగు జీవితావసర వస్తువుల కంట్రోలువిషయంలో ప్రభుత్వం షాహుకార్ల కేవిధంగా లొంగిపోతూ వచ్చిందో విమర్శిస్తూ, దొంగవ్యాపారాన్ని నిరోధించుటకై ప్రజలు తీవ్రకృషిని చేయాలని హెచ్చరిస్తూ తీర్మానించబడింది.

నైజాం నిర్బంధాలను నిరసిస్తూ క్రింది విధంగా తీర్మానించారు :

"నైజాం సంస్థానంలోని తెలంగాణా ప్రాంతంలో 90 లక్షల సోదర ఆంధ్ర ప్రజలు నైజాం ప్రభుత్వంయొక్క దారుణ నిర్బంధవిధానాన్ని, జాగీర్దార్లు, మక్తేదార్లు, దేశముఖులు వగైరాలు గావించే దోపిడీని ఎదుర్కొంటూ గావిస్తున్న వీరోచిత పోరాటాలను ఈసంఘమువారు అభినందిస్తున్నారు. ఈ బ్రహ్మాండమగు ప్రతిఘటనకు నాయకత్వం వహించి నడుపుచున్న నిజాం రాష్ట్రాంధ్ర మహాసభను, అఖిల హైద్రాబాద్ కార్మికసంఘమును, నైజాంస్టేటు కమ్యూనిస్టుపార్టీని, ఈసంఘంవారు అభినందిస్తూ, వారుజరిపే ఈస్వాతంత్ర్య పోరాటమునకు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం సాధ్యమైన అన్ని సహాయములను గావించగలదని తెలియజేయుచున్నారు.

వీట్ - నామ్‌ను తిరిగి జయించడానికి

ఫ్రెంచి వలస సైన్యాధికారుల యత్నం

[జపాను దురాక్రమణదారులను తరుమగొట్టి స్వతంత్ర రిపబ్లిక్‌ను స్థాపించుకొన్న వీట్ — నామ్‌ను అణచడానికి ఫ్రెంచి సామ్రాజ్యవాదులు చేసిన యత్నాలు విఫలమయ్యాయి. మార్చి 6 వ తేదీన రిపబ్లిక్‌ను గుర్తించుతూ ఒడంబడిక జరిగింది. కాని ఇపుడా ఒడంబడిక ఉల్లంఘించి ఫ్రెంచిసైన్యాధికారులు యెలా తెచ్చుగొట్టారో, యీవ్యాసం తెలియజేస్తుంది. వీట్ — నామ్ క్రింద ప్రస్తుతం అన్నాం, టోంకిన్ రాష్ట్రాలున్నాయి.]

ఇండో - చైనాలో పరిస్థితులు విషమరూపం దాల్చాయి. ఫ్రెంచి అధికార్లు సరోధకులు వీట్ - నామ్ రిపబ్లిక్‌పై దాడి సల్పారు. వీట్ - నామ్‌ను తిరిగి జయించి వలసరాజ్యంగా చేసుకోవాలని, ఫ్రెంచి వలస రాజ్య సరిపాలకులూ, సైనికాధిపతులూ, ఫాసిస్టు అనుకూల వ్యక్తులూ యత్నించుతున్నారు. వీరు వీట్ - నామ్ సైనికులను రెచ్చగొట్టే పనులు ఎన్నో చేస్తూవచ్చారు. ఫ్రెంచి సైనికులకూ, వీట్ - నామ్ సైనికులకూ ఎన్నో ఘర్షణలు జరిగాయి. డిసెంబరు గురువారంనాడు అవి తీవ్ర యుద్ధరూపం దాల్చాయి.

వీట్ - నామ్ రిపబ్లిక్‌ను గుర్తించుతూ మార్చి 6 వ తేదీన చేసుకొన్న ఒడంబడికను భగ్నంచేయాలని ఇండో - చైనాలోని ఫ్రెంచి అధికారులు చాలకాలంనుంచీ ప్రయత్నించుతున్నారు. వీరిని ఫ్రాన్సులోని అభివృద్ధి నిరోధకులు బలపరుస్తున్నారు.

టోంకిన్ రాష్ట్రంలో హైఫాంగు రేవు పట్టణంలో ఫ్రెంచి అధికారులు ఒక కస్టమ్సు ఆఫీసును అక్టోబరులో నెలకొల్పారు. ఈ పట్టణ ఎగుమతి దిగుమతులను కంట్రోల్ చేయాలనే ఉద్దేశ్యంతో కస్టమ్సు ఆఫీసును నెలకొల్పారు. వీట్ - నామ్ ప్రజలనుండి దిగుమతి పన్నులను అక్రమంగా వసూలు చేయ ప్రారంభించారు.

అధ్యక్షుని అసమ్మతి

దీనిపై వీట్-నామ్ అధ్యక్షుడు హో-చి-మిన్ ఫ్రాన్సుకు తన అసమ్మతిని తెలియజేశాడు. కాని దానికి జవాబులేదు.

పైగా వీట్-నామ్‌పై దాడికి సన్నాహాలు జరిగాయి. అక్టోబర్ 21 వ తేదీన వీట్ - నామ్ సైన్యాలపై దాడిచేయవలసిందని హైఫాంగ్‌లో ఉత్తర్వులీయబడినాయి.

హైఫాంగ్‌లోని ఫ్రెంచిప్రజలు నివసించే ప్రదేశాలను ఆక్రమించుకొని, అతర్వాత రేవు పట్టణమంతా స్వాధీనంలోకి తెచ్చుకొని దానికిటలిచే రోడ్లన్నీ తెగగొట్టివేయాలని ఫ్రెంచి సైన్యాధికారుల ప్లాను.

కాని ఫ్రెంచి దాడి హైఫాంగ్‌లోగాక, దానికి ఉత్తరంగా 50 మైళ్ళలోవున్న లాంగ్సన్‌లో ప్రారంభమయింది. నవంబరు 18 - 21 తేదీల మధ్య దాడికి తీవ్ర సన్నాహాలు జరిగాయి. వీట్-నామ్ రక్షణశ్రేణుల ఫొటోలు తీసుకోబడినాయి. ఫ్రెంచి ప్రజలను పట్టణంనుండి ఖాళీచేయమని రహస్యంగా తెలియజేశారు. వీట్-నామ్ జాతీయ వలంటీర్ల శిబిరంముందు ఫ్రెంచి పతాకం ప్రతిష్ఠించబడింది.

ఇలా రెచ్చగొట్టే చర్యలెన్నో చేసినా వీట్-నామ్ అధికారులు చాల క్రమశిక్షణతో మెలిగారు. వీట్-నామ్ రాజధానీ నగరమైన హనోయిలో ఘర్షణలు రాకుండేందుకై రాయబారాలనుకూడా వీట్-నామ్ అధికారులు ప్రారంభించారు.

వీరోచిత ప్రతిఘటన

ఒక ప్రక్క అక్కడ ఇలా రాయబారాలు సాగుతూ వుండగానే, అక్కడ వీట్-నామ్ జాతీయ వలంటీర్లు ఓడించబడిన, నవంబర్ 21 వ తేదీన ఫ్రెంచి సైన్యాలు దాడిచేశాయి. వీట్ - నామ్ ప్రభుత్వ కార్యాలయాలను కొన్నిటిని ఆక్రమించాయి. వీట్ - నామ్ సేనలు వీటిని రక్షించడానికి పూనుకోగానే యుద్ధం ప్రారంభమయింది. కాని స్థానిక వీట్ - నామ్ అధికారుల జోక్యంవల్ల ఈ తగాదా అంతరించింది. కాని అప్పుడప్పుడూ ఘర్షణలు జరగడం మానలేదు.

ఇదే రోజుల్లో, హైఫాంగ్‌లో కూడ ఫ్రెంచి అధికారులు, రేవు పట్టణం కంట్రోల్ విషయం అనవసరంగా జోక్యం కలగచేసుకొనడంవల్ల యుద్ధం పొడసూపింది. వీట్ - నామ్ అధికారుల జోక్యంవల్ల యుద్ధవిరమణ సంధి జరిగింది. కాని మరునాడే ఆ సంధిని ఫ్రెంచి అధికారులు ఉల్లంఘించారు. ఉత్తర వీట్ - నామ్‌లోని ఫ్రెంచి హైకమిషనర్ జనరల్ మోర్లియర్‌కు, దేశరక్షణ మంత్రి అసమ్మతిని తెలియజేశారు. పరిస్థితులన్నీ వివరించుతూ మెమొరాండం కూడా ఒకటి పంపించారు.

నవంబరు 22 న, హో-చి-మిన్ (వీట్-నామ్ అధ్యక్షుడు) ఇరుపక్షాలు శాంతంగా వుండాలని విజ్ఞప్తిగావించారు. జనరల్ మోర్లియర్‌కు ఒక వుత్తరం వ్రాస్తూ, ఈ దురాక్రమణకు బాధ్యతలంతా ఫ్రెంచి వారిదేనని ఆలేఖలో తెలియ జేశారు. తిరిగి అల్లర్లు జరగకుండా చూడవలసిందని కోరారు.

కాని వీటివల్ల లాభంలేకపోయింది. పైగా జనరల్ మోర్లియర్, హైఫాంగ్‌లోని వీట్-నామ్ సేనలు కొంతదూరం దాటిపోవలసిందని, ఆయుధవిసర్జన చేయవలసిందని అంతిమ సందేశంపంపారు.

విచ్చలవిడిగా దోపిడి

యుద్ధ విరమణ సంధి జరిగినా, దానిని ఉల్లంఘించి, హైఫాంగ్‌లో ఫ్రెంచిసైన్యాలు యుద్ధం ప్రారంభించాయి. వీట్-నామ్ ఆస్తి విధ్వంసంచేసి దోపిడీ చేయ సాగాయి.

నవంబరు 23 వ తేదీన వీట్ - నామ్‌పై ఫ్రెంచి సైన్యాలు తమ అంతిమ సందేశకాలం పూర్తి అయాక హైఫాంగ్‌లో వీట్-నామ్ కేంద్రాలపైదాడి చేశాయి. ఫ్రెంచి బాంబరు విమానాలు దాడిలో పాల్గొన్నాయి. మరఫిరంగులు, మెషిన్‌గన్‌లూ ఉపయోగించబడినాయి.

కాని వీట్-నామ్ సైనికులు ప్రజలు వీరోచితంగా ప్రతిఘటన సాగించారు. ఫ్రెంచి వారిని వారాక్రమించిన స్థలాలనుండి తరిమివేశారు. పట్టణంలోని చైనావారి ప్రాంతం వశపరచుకొన్నారు. విమానాశ్రయంవద్దకు వెళ్ళి, పెట్రోలు మందు సామగ్రికొట్లకు నిప్పంటించారు.

మరునటిరోజున మూడు ఫ్రెంచినౌకలు హైఫాంగ్‌లో సైనికులను దింప ప్రయత్నించాయి. తీవ్రయుద్ధం జరిగాక ఒక ఓడ మునిగిపోయింది. తక్కిన రెండూ పలాయనం చిత్తగించాయి. కాని హైఫాంగ్ పట్టణంపైన, పరిసర ప్రదేశాలపైన విమాన దాడులు సాగుతూనే వున్నాయి.

అదే రోజున లాంగ్సన్‌లో ఫ్రెంచి సేనలు ముఖ్యకార్యాలయాలన్నిటినీ ఆక్రమించుకొని ప్రజలపై దౌర్జన్యాలు గావించాయి. బయటిప్రపంచంతోవారికి సంబంధం లేకుండా చేశాయి.

అప్పటినుంచి అప్పుడప్పుడూ యుద్ధం రాజుకూనే వుంది. నవంబరు 25 వ తేదీన పూర్తిగా విజృంభించింది.

విషమ పరిస్థితి

ఇపుడు తిరిగి గురువారంనాడు (డిసెంబరు 19 న) ఈ యుద్ధం విషమరూపం దాల్చింది. ఇదీ ఈనాటి యుద్ధానికి పూర్వచరిత్ర.

ఫ్రెంచిసైన్యాలు కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను వశపరచుకొన్నాయి. 20 వ తేదీన వీట్-నామ్ ప్రభుత్వం హనోయి పట్టణం వదిలిపోయింది. వెళ్ళిపోయే ముందుప్రభుత్వ సేనలు పట్టణానికి నీరు, విద్యుచ్ఛక్తి సరఫరా చేసే సప్లయిలను తెగగొట్టివేశాయి.

ఇప్పటికి ఇండో - చైనాలో 80 వేల సైన్యాలు వున్నాయి. ఇండో-చైనాను తిరిగి జయించడానికి మరి 2 లక్షలమంది సైనికులను పంపుతామని ఫ్రెంచి సైనిక నిపుణులు చెబుతున్నారు. వీట్-నామ్ సైనికులపై ఇదివరలో ఫిరంగులు, టాంకులు వుపయోగించబడ్డాయి. ఇప్పుడు అల్జీర్సునుండి పారాచూట్ సైన్యం పంపబడుతోంది.

ఫ్రెంచి హైకమీషనరూ, ఫ్రెంచి వలస మంత్రీ ఇండో-చైనాకు బయలుదేరారు.

విన్ అనే పట్టణం (అన్నాంతీరంలో) లోని ఫ్రెంచి సైన్యాలకు లొంగిపోవలసిందిగా వీట్-నామ్ సేనలు అంత్యసందేశం పంపాయి. ఫ్రెంచి సైన్యాలు ఆ సందేశానికి లోబడినాయి.

అధ్యక్షుని విజ్ఞప్తి

వీట్-నామ్ రిపబ్లిక్ అధ్యక్షుడు ఫ్రెంచి ప్రధాని బ్లుమ్‌కు తమ అసమ్మతి తెలియజేశారు. ఇక్కడి ఘర్షణలను విచారించడానికి ఫ్రెంచి శాసనసభ్యులతో కూడిన ఒక వుపసంఘాన్ని పంపవలసిందని కోరారు.

వీట్ - నామ్ ప్రజల పక్షాన అతివాదులు

19 వ తేదీన ఫ్రెంచి అసెంబ్లీ డిఫెన్సు కమిషన్ సమావేశంలో, ఇండో-చైనాలోని ఫ్రెంచి సైన్యాలను బలపరుచుతూ క్రిస్మస్ సందేశం పంపాలని యం. ఆర్. పి. (క్రిస్టియన్) మొదలయిన పార్టీలు ఒక తీర్మానం తెచ్చాయి. కమ్యూనిస్టులు దానిని వ్యతిరేకించి సభనుండి లేచిపోయారు. ఇది వరలో ఫ్రెంచి ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ వీట్-నామ్ ప్రజలకు సానుభూతిగా ఆందోళన చేసింది.

"ఫ్రెంచి అతివాద పత్రిక "ఫ్రాంక్‌టీరర్" ఇండో - చైనాలో హైకమీషనర్ చర్యను ఖండించింది. "దౌర్జన్యంతో మనం ఇండో-చైనాను అణచలేము. వీట్-నామ్ ప్రభుత్వానికి చేసినవాగ్దానాలు మనం భంగపరచాం. ఫ్రెంచి వలసరాజ్యాధికారులు తాము ఆడేది ప్రాణసంకటమైన జూదం అని మరచిపోరాదు. వేలకొలది ప్రాణాలను బలి గొనవచ్చేగాక, ఇండో-చైనానుకూడ పోగొట్టుకొంటున్నాం. టాంకులబలంతోగాక గౌరవంతోను హేతుబుద్ధితోను ప్రవర్తించితే పరిస్థితులు చక్కబడడానికి ఇంకాఅవకాశంవుంది"

"ఇండో - చైనాలోని ఫ్రాన్సు ప్రయోజనాలను నాశనం చేస్తున్నారు ఈ సామ్రాజ్యవాదులూ, యుద్ధోన్మాదులు" అని కూడా తీవ్రంగా ఈ పత్రిక ఖండించింది.

అభివృద్ధి నిరోధకుల ధోరణి

"ఎపోక్" అనే అభివృద్ధినిరోధక పత్రిక, "వీట్-నామ్ అధ్యక్షుడు కమ్యూనిస్టూ, ఆందోళనకారుడూ, మూడవ అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ సభకు ప్రతినిధీ" అంటూ గోలచేసింది.

"ఫిగారో" అనే కన్సర్వేటివ్ పత్రిక: "మన సామ్రాజ్యభద్రతకంతా వీట్-నామ్‌పై ఆధారపడివుంది. అక్కడ మన బలహీనత కనబడితే ఉత్తరాఫ్రికాలో అరబ్బు ప్రజలు తిరగబడడానికి సిద్ధంగా ఉన్నారు" అంటూ వాపోయింది.

వీట్-నామ్ రిపబ్లిక్ ఏర్పాటైనప్పుడు చైనాకు పారిపోయిన మాజీ విదేశాంగ మంత్రి నామెన్-టింగ్-టామ్, తానొక ప్రతిద్వంద్వ ప్రభుత్వాన్ని అక్కడ ఏర్పరుస్తానని చెప్పాడు. సకాలంలో తన ప్రభుత్వం వీట్-నామ్‌లో జోక్యం కలుగజేసుకొంటుందట. అంటే వీట్-నామ్ రిపబ్లికన్ ప్రభుత్వం ఓడిపోవాలని ఇతని ఆశ.

ఇతడువీట్-నామ్ వ్యవహారాలలో "చైనా-అమెరికాల మధ్యవర్తిత్వం కావాలనికోరాడు.

ఫ్రెంచి ప్రధాని ప్రకటన

అసెంబ్లీలో మాట్లాడుతూ ఫ్రెంచి ప్రధాని ఇండో-చైనాలో పరిస్థితులు చక్కబడటానికి కొన్నివారాలు పట్టవచ్చునన్నాడు.

"ప్రస్తుత సంక్షోభం తొలగి పోగానే, స్వతంత్ర వీట్-నామ్ రిపబ్లికును నెలకొల్పుటకు ఫ్రాన్సు తీవ్రంగా కృషిచేస్తుంది." అని బ్లుమ్ అనగానే అభివృద్ధి నిరోధకులయిన మితవాదులు అసమ్మతి తెలియజేశారు. అతివాదవర్గాలు హర్షధ్వానాలు చేశాయి.

"దాడినల్పి జయించి, బలప్రయోగం ద్వారా అధికారాన్ని నిలబెట్టుకొనేపాతవలస రాజ్యాంగవిధానం బూజుపట్టిపోయింది. మన రిపబ్లికన్ సూత్రాలకు అది విరుద్ధం" అని అంటూనే. ఏదైనా ఒక ఒడంబడికకు రావాలంటే మొదట శాంతిభద్రతలు ఏర్పడాలని బ్లుమ్ అన్నాడు.

కమ్యూనిస్టుపత్రిక విమర్శ

ఫ్రెంచి కమ్యూనిస్టుపత్రిక 'లాహ్యూమనైట్' ఇలావ్రాసింది:

"బ్లుమ్ ప్రకటన చాల సబబుగా ఉంది. కాని బూజుపట్టిన పాతవలసదేశ పీడనా విధానంనే శాసనసభలో కొంతమంది ఇంకా పట్టుకొని ప్రాకులాడుతున్నారు. నూతన ఫ్రెంచిరాజ్యాంగప్రణాళికయీపాతవిధానాన్ని తృణీకరించింది. ఈ రాజ్యాంగ ప్రణాళికను ఆమోదించడంతో ఫ్రెంచిప్రజలు ఆవిధానాన్ని నిచ్ఛితంగా ఖండించారు. ఈ నూతన రాజ్యాంగ ప్రణాళిక ననుసరించే బ్లుమ్ నిన్న మాట్లాడాడు. ఆయన ప్రకటనను ఖండించినవారు నూతన ఫ్రెంచి రాజ్యాంగ ప్రణాళికకే విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారన్నమాట."

ఫ్రాన్సులోవున్న వీట్-నామ్ ప్రతినిధులు సామ్రాజ్యవాదులను ఇలా విమర్శించారు. "కొన్నివర్గాలుయుద్ధాన్ని రెచ్చగొడుతున్నాయి. బలప్రయోగంతో వీట్ - నామ్‌పై తమ పంథాను రుద్దాలని చూస్తే, తమ స్వాతంత్ర్యం కాపాడుకోడానికి నిశ్చయమైన మా దేశ ప్రజలు ఎదుర్కొవలసి వస్తుంది."

ప్రజాశక్తి చందా వివరాలు

సంవత్సరం చందా	రు. 24—0—0
అర్ధ సం॥ చందా	12—0—0
మూడునెలలకు	6—0—0
నెలకు	2—0—0
వారపత్రిక సం॥ చందా	9—0—0
అర్ధ సం॥ చందా	4—8—0
విడిపత్రిక	0—1—0
వారపత్రిక	0—3—0

జాతుల స్వయంనిర్ణయ హక్కును గుర్తించాలి

ముస్లింలు హిందువులతో చేతులు కలపాలి

(1 వ పేజీ తరువాయి)

దానికే నిబంధన బ్రిటిష్ ప్లానులో ఉంది. ఆ నిబంధనను అంగీకరించం అని స్పష్టంగా తెలియజేయాలి. ప్రజలు స్వేచ్ఛగాను, ఇష్టపూర్వకంగాను చేరిన కేంద్రప్రభుత్వాన్నే అంగీకరిస్తామని విశదపరచాలి.

ఇలాచేస్తే, కాంగ్రెసు దృక్పథం ముస్లిం ప్రజా సామాన్యానికి స్పష్టంగా తెలుస్తుంది. వారిలో అనుమానాలు, భయాలు పోతాయి. స్వాతంత్ర్య సమరానికి బ్రహ్మాండమైన ప్రజా సమీకరణ సాధ్యమవుతుంది.

అంతేకాదు. లీగ్ నాయకులకు సిసలైన సవాలు చేసినట్లవుతుంది. ప్రధాన సూత్రాలకు భంగం వాటిల్లని సూచన ఇది. దీన్ని కూడా లీగ్ నాయకులు త్రోసివాలంటే, అందుకు బాధ్యులు వారే అవుతారు. అప్పుడు కాంగ్రెసు ముస్లిం ప్రజా సామాన్యాన్ని విశాల హృదయంతో సంబోధించడానికి వీలుంటుంది.

సంస్థానాధీశులతో కూడా కాంగ్రెసు తెగతెంపులు చేసుకొని, సంస్థానప్రజల పోరాటాన్ని బలపరచాలి. సంస్థానాధీశులు ఇప్పుడు నోటితో చేసే వాగ్దానాలను నమ్ముకోకుండా సంస్థాన ప్రజల పోరాటాలను బలపరచడం వల్లనే, దేశం విభజింపబడకుండా ఒకే రాజ్యాంగం క్రింద ఉండడానికి అవకాశం కలుగుతుంది.

కాశ్మీర్, తిరువాన్కూరు, హైదరాబాద్ సంస్థానాలలో ప్రజలు సాగించిన, సాగిస్తున్న పోరాటాలవల్ల అందరం నేర్చుకోవలసిన పాఠమేమంటే, నిరంకుశ పరిపాలనకు రోజులు దగ్గరపడ్డాయి; ప్రజలే తమ భవిష్యత్తును నిర్ణయించుకోగలవారు. సంస్థానాధీశులు కాదు.

సామ్రాజ్యవాదుల ప్లానును ప్రతిఘటించడంద్వారా కాంగ్రెసు నాయకత్వం జాతీయ గౌరవాన్ని కాపాడాలి. అన్ని జాతుల ప్రజలకు స్వయం నిర్ణయాధికారం ఉంటుందని ప్రకటించాలి. సంయుక్త కార్యాచరణకు [illegible] లీగును పిలవవలసియుంది. సంస్థానాధీశుల నిరంకుశత్వాన్ని కూల్ద్రోయుటకు పోరాటం నడపవలసియుంది. ఇలాచేస్తేనే, సామ్రాజ్యవాదుల [illegible] దేశగౌరవాన్ని రక్షించుకో[illegible]గలుగుతాం.

భారతీయుల్లో భారతీయులకు [illegible] వాలను ఉపయోగించుకొని, స్వాతంత్ర్య పోరాటాన్ని అరికట్టడమే, బ్రిటిష్ ప్రభుత్వ [illegible] యొక్క ఉద్దేశం. ఇప్పుడు కాంగ్రెసు నాయకులకు కలిగిన సందేహం సామ్రాజ్యవ్యతిరేక ప్రజాఉద్యమానికి [illegible] [illegible]

జిన్నా వ్యాఖ్యానం

కాని, జిన్నా ప్రకటనలు చూస్తే ఈ విషయాన్ని ఆయన గుర్తించినట్లు ఎక్కడా కనబడదు. పైగా, డిసెంబరు 6 ప్రకటన ముస్లింలకే పెద్ద విజయంగా ఆయన పరిగణిస్తున్నారు. దీని ఆధారంతో ఇంకా పత్తిడి కలుగజేయవచ్చునని ఆయన ఊహ. బ్రిటిష్ ప్రభుత్వం ఇచ్చిన హామీతో ఎట్టి రాజ్యాంగాన్నైనా సరే వ్యతిరేకించగలంతో, జిన్నా భారతదేశ ఐక్యత ముస్లింల నాశనత్వంగా చిత్రిస్తున్నారు. కైరోలో అతను ఇలా అన్నాడు: "భారతదేశ ముస్లిం లిప్పుడు ప్రమాదపరిస్థితుల్లో ఉన్నారు. భారతదేశ ఐక్యత అంటే వారిదృష్టిలో ముసల్మానులకు నాశనత్వం. బ్రిటిష్ పెత్తనంపోయి హిందువుల పెత్తనం రావడం. అలాంటి ఐక్యత వల్ల ప్రయోజనం ఏముంటుంది?"

దివాళాకోరు వాదన

హిందువులు-ముస్లింలు కలిసి సామ్రాజ్యవాదాన్ని కూల్ద్రోయడానికి పోరాటం సాగిస్తేగాని బ్రిటిష్ పెత్తనంపోదనే విషయం జిన్నాగారికి తెలుసు. ఆయన, ముస్లిములకు హాని సత్వం లభిస్తుందనే కబుర్లతో, దేశాన్ని విభజించాలనే దివాళాకోరువాదన తెచ్చి, ఐక్యస్వాతంత్ర్య పోరాటాన్నుంచి ముస్లింల దృష్టిని మరల్చుతున్నారు.

అంతేకాదు. భారత స్వాతంత్ర్య పోరాటాన్ని హిందువుల సామ్రాజ్య తృష్ణగా చిత్రించి, జిన్నా బ్రిటిష్ ప్రభుత్వంయొక్క కుట్రకు సహాయం చేస్తున్నారు. కైరోలో ఆయన పత్రికా విలేఖరుల యెదుట ఇలా ఉపన్యసించారు.

"భారతదేశాన్ని హిందూ సామ్రాజ్యవాదులే గనుక పరిపాలిస్తే, అది భవిష్యత్తులో బ్రిటిష్ సామ్రాజ్యవాదంకంటె ఎక్కువ ప్రమాదకరంగా పరిణమిస్తుంది. అందువల్ల పశ్చిమ ఆసియా దేశాలన్నిటికీ ప్రమాదం వాటిల్లుతుంది."

దీనిఅర్థం ఏమిటి? ప్రస్తుతం బ్రిటిష్ సామ్రాజ్యవాదంవల్ల ప్రమాదంలేదని జిన్నా అభిప్రాయం. హిందూ సామ్రాజ్యవాదమే ప్రమాదకరంగా పరిణమించింది. పశ్చిమ ఆసియావాసుల్ని హిందూ సామ్రాజ్యవాదం అనే బెదురుచూపి బ్రిటిష్ తమపెత్తనం చిరస్థాయిగా ఉండేటట్లుచూచుకోవడానికి మొదట అవలంబించిన ఎత్తునే యీనాడు జిన్నా తిరిగి పైకి తవ్వడంవల్ల ఆయన ప్రతిష్ట ఏవిధంగాను ఎక్కువకాదు.

ఐక్యకార్యాచరణ ఒక్కటే పరిష్కార మార్గం

హిందువులకూ, ముసల్మానులకూ శత్రువైన బ్రిటిష్ సామ్రాజ్యవాదం, భారత రాజ్యాంగసభన్ని తయారుచేసుకొనే అధికారం భారతీయులకు లేదంటూ దాడిచేస్తున్నప్పుడు, జిన్నా తనకు శత్రువైన కాంగ్రెసుకు పరాభవం కలిగినట్లుమాత్రమే భావిస్తున్నారు. ఈ అవకాశం తీసుకొని, పట్టి న్యాయసూత్రానికి నిలబడి దేశప్రజల తరఫున తీర్మానించలేకున్నారు.

అశేషాది ముస్లిం జనసామాన్యం జిన్నాను నాయకునిగా గౌరవిస్తున్నారు. అందువల్ల ఆయన కర్తవ్యం ఏమిటి, ప్రజల పక్షం వహించి సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించాలి. అప్పుడే, అందరికి స్వాతంత్ర్యం లభిస్తుంది.

బ్రిటిషువాళ్ళు దేశం విడిచిపోనిదే, హిందువులకు గాని, ముస్లింలకుగాని స్వాతంత్ర్యం ఉండదు. వారి సహాయం తీసుకొని కాంగ్రెసును సాధించాలనుకుంటే, ఒక్కనాటికివాళ్ళు పోరు.

సామ్రాజ్యవాదుల యొక్క, హి.మా. ముస్లిం జమీందార్ల యొక్క, పీడనతో కృంగి కృశించే ముస్లిం ప్రజా సామాన్యం హిందూ ప్రజా సామాన్యంతో చేతులు కలిపి, ప్రస్తుత పరిపాలనను అంతమొందిస్తేగాని, వారికి స్వాతంత్ర్యం ఉండదు. అందరి విముక్తికి ముస్లింలీగ కాంగ్రెసుతో చేతులు కలిపితేగాని ముస్లింలకు స్వేచ్ఛరాదు.

ఈ యదార్థాన్ని జిన్నాగారు ఇంకా గ్రహించలేదు.

ఇచ్చినవాగ్దానాలు మాయమయాయి

తూర్పు ఏజన్సీ సంస్థానాలపై తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

సంస్థాన ప్రజా మహాసభ స్థాయిసంఘం ఇతర సంస్థానాలనుగూర్చి మరికొన్ని తీర్మానాలు చేసింది.

ఒరిస్సా, సి. పి. మొదలైన ప్రాంతాలలోని తూర్పుఏజన్సీ సంస్థానాలలో, సంస్థానాధీశులు ప్రజలకు కొన్ని పౌరసత్వహక్కులు వాగ్దానం చేశారు. కాని, ఆచరణలో వాటిని భగ్నం చేసి ప్రజలమీద నిర్బంధ విధానం అమలు జరుపుతున్నారు. తమ పెత్తనం క్రింద కొన్ని బోగీ సంస్థలు సృష్టించి పోలీసుల, అధికారుల సహాయంతో ప్రజలమీద విరుచుకు పడుతున్నారు. ఆ సంస్థలకు మైక్రోఫోన్లు, లారీలు ట్రక్కులు సప్లయిచేసి, బహిరంగ సభలను విచ్ఛిన్నం చేయిస్తున్నారు. ఈ విధానాన్ని స్థాయిసంఘం తీవ్రంగా ఖండించింది. సంస్థాన ప్రజలు తమ సంస్థలను బలపరచుకోవలసిందనీ, యిట్టి విచ్ఛిన్న చర్యలను ఎదుర్కొనడానికి మార్గం యిదేననీ హెచ్చరించింది.

గ్వాలియరులో ప్రస్తుతం పోరాటంవద్దు

గ్వాలియర్ సంస్థాన పరిస్థితుల్నిగూర్చి స్థాయిసంఘంచేసిన తీర్మానంలో, గ్వాలియర్ సంస్థానాధీశుడు బాధ్యతాయుత పరిపాలనే తన ఆశయంఅని ప్రకటించినందున, నేటు కాంగ్రెసు ప్రస్తుతం పోరాటం ప్రారంభించవద్దని సలహాయిచ్చింది.

కొల్హాపూరుకు దర్యాప్తు సంఘం

కొల్హాపూర్లో ప్రజాపోరాటం ప్రారంభించడానికి ప్రజాపరిషత్తు అనుమతి కోరుతూ పంపిన దరఖాస్తుపై విచారణ జరపడానికి కమల నారాయణ బజాజ్ గారిని పంపుటకు తీర్మానింపబడింది.

ఇతర సంస్థానాలలో నిర్బంధవిధానం

నాగోద్ సంస్థానంలో ప్రజామండలి పని చేయకుండా చేస్తున్నందుకు సంస్థానప్రభుత్వ పాలసీని ఖండిస్తూ స్థాయిసంఘం తీర్మానించింది. విచారణకై హమీదాలీ, సీతారాం జాజూగారలను నియమించింది.

బిలాస్పూర్లో సంస్థానాధీశుడు అనేక రాక్షస చర్యలకు దిగి ప్రజల పౌరసత్వ హక్కులను నాశనం చేస్తున్నందుకు నిరసించింది. రాజకీయఖైదీలను, ప్రజలకు ఈ విషయాన్ని గుర్తుచేస్తూ తీర్మానించింది.

రాయబార కమిటీ నియామకం

సంస్థాన ప్రజల తరఫున రాజ్యాంగ సభతో రాయబారాలు జరపడానికి స్థాయి సంఘం యీ క్రిందివారిని నియమించింది: శ్రీ నారాయణవ్యాస్, ద్వారకనాథ కచ్రూ, కమల నారాయణ బజాజ్, హీరాలాల్‌శాస్త్రి, బలవంత్రిమెహతా, సారంగధరదాసు, నిజలింగప్ప.

స్త్రీలకు సమాన హక్కులుండాలి

అఖిలభారత మహిళాసభ తీర్మానం

అకోలా, డిసెంబరు 21

నేడు అకోలాలో (బీరార్) శ్రీమతి హన్సాబెన్ మెహతాగారి అధ్యక్షతను అఖిల భారత మహిళా మహాసభ ప్రారంభమైంది. అధ్యక్షురాలు ఈవిధంగా ఉపన్యసించారు.

"స్త్రీలహక్కులను ఒకప్రణాళికగాతయారు చేసి రాజ్యాంగసభముందు పెట్టడానికై ఒకఉపసంఘాన్ని వేశాం. ఓటు హక్కు, ఆర్థిక, రాజకీయ, సామాజిక విషయాలలో పురుషులతో సమానహక్కులూ, అవకాశాలూ ఉండాలని ఉపసంఘంవారు ఒక ప్రణాళికను తయారుచేశారు. రాజ్యాంగసభకు ప్రతినిధులుగా ఎన్నుకోబడిన స్త్రీలు పదిమంది మన సంస్థకు సంబంధించినవారే. వారు రాజ్యాంగ చట్టంలో స్త్రీల హక్కులుకూడా చేర్చబడేటట్లు ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి వారిని బలపరుస్తూ మన కోర్కెలను స్త్రీసామాన్యంలో ప్రచారం చేయడానికై సమర్థుల్ని ఎన్నుకొని ఒక కమిటీగా వెయ్యాలి.

"మన దేశంలోని ప్రజలలో మూడు వంతులమంది పల్లెటూళ్ళలోనే వున్నారు. అందుచేత మన ప్రచారం అక్కడనే హెచ్చుగా జరగాలి.

"భారత స్వాతంత్ర్యం మన లక్ష్యం. దాన్ని సాధించేవరకూ మనం పూరుకోలేము. తాత్కాలిక ప్రభుత్వ స్థాపన సంపూర్ణ స్వాతంత్ర్య పథంలో ఒక మెట్టు మాత్రమే.

"దేశంలో మతకలహాలు చెలరేగడం చాలా విచారకరం. హిందూ - ముస్లింమతాలు రెండూ మన పూర్వులు మన కిచ్చిన విజ్ఞాన సంపద. రెండు మతాలూ పరస్పర సహనం, ప్రేమ చూపడం అవసరం. ఒకరి నొకరు ప్రేమించగలిగేటట్లు బిడ్డల్ని తయారు చేసే బాధ్యత తల్లుల మైన మనమీద వుంది."

అఖిలభారత మహిళా సంఘ కార్యవర్గ సమావేశంలో నిన్న స్త్రీల హక్కుల ప్రణాళికను అంగీకరిస్తూ తీర్మానించారు. పరిశ్రమలలోను, ఇతర వృత్తులలోను పని చేస్తున్న స్త్రీలకు ప్రసూతి సౌకర్యాలు కలిగిస్తూ శాసనం చేయాలనీ, చిన్న పిల్లలచేత కూలిపనిచేయించడం ఆపివేయించాలనీ, వ్యభిచారం నిర్మూలించాలనీ తీర్మానాలు చేసారు.

పోస్టల్ పనివారల పోరాట సన్నాహం

అఖిలభారత మహాసభ నిర్ణయం

అకోలా : డిసెంబరు, 21

పోస్టల్ పనివారల జీతాల విషయమై ప్రభుత్వం నియమించిన పేకమీషన్ సంతృప్తికరమైన సిఫార్సులు చేయకపోతే, పనివారంతా తమ కోర్కెలను సాధించుకోడానికి ఎట్టి చర్యనైనా తీసుకుంటారని ప్రభుత్వానికి తెలియజేస్తూ, ఈవేళ అఖిల భారత పోస్టల్, ఆర్. ఎం. ఎస్. పనివారల మహాసభ తీర్మానించింది.

పోరాటం ప్రారంభించడానికి కార్యక్రమం వేసుకోవలసిన అవసరం కలిగితే, పోస్టల్, టెలిగ్రాఫ్ పనివారలంతా ఒకే యూనియన్ క్రిందికి రావడం మంచిదని హెచ్చరిస్తూ, మరో తీర్మానం చేయబడింది.

కూడు, గుడ్డలకై రైల్వే కార్మికుల పోరాటం

★ ఐక్యశక్తితో గుడ్డి అధికారులను లొంగదీశారు ★

రైల్వే అధికారుల గుడ్డి ప్రవర్తనవల్ల, రైల్వే చవుకదిపోల్లో ఆహారపదార్థాలు సక్రమంగా ప్రతినెల సక్రమంగా కార్మికులకు అందటం లేదు. కొన్ని వస్తువులుంటే కొన్ని వస్తువు లుండవు. బియ్యం అవసరమైన ప్రాంతాలకు యేజొన్నలో, రాగులో పంపుతారు. జొన్నలు, రాగులు కావలసిన ప్రాంతాలకు గోధుమలు పంపుతారు. ఆ కేంద్రాలలోని కార్మికులు, మాకు కావలసిన ధాన్యాన్ని పంపండి అని టెలిగ్రాములద్వారా మొత్తుకోగా, మరే కేంద్రంనుంచియో వారికి అవసరమైన ధాన్యాన్ని పంపటం, వారికి అవసరంలేని ధాన్యాన్ని మరెప్పటికో పంపటం జరుగు తున్నది. ఇవంతా జరిగేలోపుగా కార్మికులు మొత్తినా అవస్థపడవలసి వస్తుంది. డిపో లకు వస్తువుల స్టాకులు, యేనెల పూర్తిగా రాకపోవటంవల్ల, అవి యెంతమందికి సరి పోతయ్యో అంతమందికి కొద్దికొద్దిగా సరి పెట్టడం మిగతావారికి అసలే లేకుండా చెయ్యడం జరుగుతున్నది.


అప్పుడప్పుడు మంచిరకం బియ్యంగల బస్తాలు, నాసిరకం బియ్యంగల బస్తాలు వస్తుంటవి. ఆ పరిస్థితుల్లో మంచిరకం బియ్యం క్లార్కులు మొదలగు సబార్డినేట్లకు చాటుమాటుగా సప్లయిచేయటం జరుగు తుంటుంది. చెడురకాన్ని మీనియల్సు అనబడే కార్మికులముఖాన పోయటం జరుగు తుంది. చవుకదిపోలో జరిగే ఆహారపదార్థాల సప్లయి విషయంలోకూడా యేదో ఒక రూపంలో సబార్డినేట్సు, మీనియల్సు అనే విభజన తప్పటంలేదు.

స్టోరు వాగన్ల ద్వారా ఆహారపదార్థాల సప్లయి

చిన్న చిన్న స్టేషన్లలోని స్టాఫ్‌కు, లైను మీద పనిచేస్తున్న స్టాఫ్‌కు ఆహారపదార్థాలను సప్లయి చేయుటకు స్టోరువాన్లు నడుపబడు తున్నవి. ప్రతినెల స్టాఫ్‌కు జీతాలిచ్చిన వెంటనే ఈ స్టోరువాన్లు అన్ని సెంటర్లకు పోగలిగితే వసవాడు వస్తువులను కొనుక్కో గల్గుతారు. అట్లా కాకుండా జీతాలిచ్చిన 20 రోజులకు ప్రస్తుతం స్టోరువాన్లు రావటం జరుగుతున్నది. అంత దీర్ఘకాలం కార్మికులు ఆహార పదార్థాలు లేకుండా యేవిధంగా ఆగగల్గుతారు. ఇది గత్యంతరం లేక యెక్కువ ధరలుపెట్టి బయట షాపుల్లో కొనుక్కోవలసి వస్తున్నది. దీనికి కారణం అధికార్లు మద్రాసునుంచి వాల్తేరు వరకు ఒకే స్టోరువానును నడపటమే. దీని ఫలితంగా కార్మికులు విపరీత దురవస్థకు లోనగుతున్నారు. వీరి చేతులో డబ్బున్నప్పుడు స్టోరువానురాదు. స్టోరువాను వచ్చి నప్పుడు వీరిచేతుల్లో డబ్బువుండదు. ఇంత అవస్థపడుతూ స్టోరువాను వచ్చేటప్పటికి, అప్పోసప్పో చేసి వస్తువులను కొనుక్కో బోతే వస్తువులను వుంచుకొని కూడా స్టోరు వాన్ మ్యానేజర్లు లేవు పొమ్మంటారు. తప్పుడుకొలతలకు లెక్కలేదు. ఈవిధంగా సరుకులను మిగుల్చుకొని, పక్కవూళ్ళలోని వ్యాపారస్తులకు లాభాలకు అమ్ముకోటం జరుగుతున్నది. చెమటోడ్చి వెండచాకిరి చేస్తున్న కార్మికులకు సప్లయిచేయవలసిన ఆహారపదార్థాలను యీ విధంగా దొంగ మార్కెటులో అమ్ముకోటం జరుగుతున్నది. ఇది యిలావుండగా గ్యాంగుకార్మికుల రేషన్ కార్డులను పి. డబ్ల్యు. యిన్‌స్పెక్టర్లు తమ వద్ద నిల్వవుంచుకొని తమకు కావలసిన సరుకుల నన్నిటినీ స్టోరువాన్లనుంచి తెప్పించుకుంటూవుంటారు.

గుడ్డ కరువు

కార్మికుల ఆహార పదార్థాల సప్లయి విషయంలో యీవిధంగా దురవస్థలు పడు తుంటే, గుడ్డల సప్లయి మరీ అధ్వాన్నంగా వున్నది. చవుకదిపోలువున్న పెద్ద కేంద్రా లలో యూనియన్ కార్మికులను సమీకరించి ఆందోళన సాగిస్తుండటంవల్ల కాస్తో కూస్తో గుడ్డసప్లయి జరుగుతున్నది. కాని లైనుమీద కార్మికులకు 8, 10 నెలలనుంచి గుడ్డసప్లయి లేనేలేదు. స్టోరువాన్లలో సప్లయి కావటం లేదని, తాము నివసిస్తున్న గ్రామాలలోని ఆహారకమిటీలవారిని గుడ్డ సప్లయిచేయమని అడిగితే మీకు రైల్వేలో సప్లయి అవు తున్నది కాబట్టి యిక్కడ సప్లయి చేయమం టున్నారు. గ్రైనుషాపులున్న పెద్ద కేంద్రా లకు సహితం గుడ్డను సప్లయి చేయటంలో అధికార విధానం యెలా వున్నదంటే, గ్రైనుషాపు మేనేజరు యెక్కడికక్కడ జిల్లా చెక్‌స్టయిలు ఆఫీసర్లకు డబ్బు చెల్లించి, ఆ ఆఫీసరు సూచించిన గుడ్డలషాపునుంచి గుడ్డను తెచ్చుకొంటున్నారు. కాని రైల్వే పుచ్‌కింద్రోలరు వుత్తరువుల ననుసరించి, యేరోజు అమ్మకం డబ్బు ఆరోజు యీ మేనేజరు మద్రాసుకు పంపివేయాలి.



పోలేపెద్ది నరసింహమూర్తి

దీనివల్ల కావలసినంత గుడ్డల స్టాకును కొనుక్కోటానికి వీలులేక పోతున్నది. ఇందువల్ల గ్రైన్‌షాపులు సక్రమంగా గుడ్డను సప్లయి చేయలేకపోతున్నాయి. మొత్తం రైల్వేలోని స్టాఫంతటికి కావలసిన గుడ్డల కోటాను రైల్వే అధికార్లే రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీసుకొని గ్రైన్‌షాపులకు, స్టోరు వాన్లకు సప్లయి చేస్తుంటే కార్మికులు ఇంత అవస్థ పడనక్కర్లేదు.

కార్మికులలో తీవ్ర అసంతృప్తి

ఆహారపదార్థాల సప్లయి విషయంలో కార్మికులు పడుతున్న యీ దురవస్థలన్నీ వారిలో అసంతృప్తిని తీవ్రపరుస్తున్నాయి. కార్మికులింత దురవస్థలకు లోనుకావటం అధి కార అసమర్థత, గ్రైనుషాపు మేనేజిమెంటు వల్లనే, గ్రైన్‌షాపుల నుంచి ఆహారపదార్థాలు దొరక్క అవస్థలుపడుతున్నది. ఎప్పటినుంచో జరుగుతున్నది. లోగడ యీసమస్యమీదనే హుబ్లీ, గుంటకల్లు, పెరంబూరు, బిట్రగుంట మొదలగు కేంద్రాలలో బ్రహ్మాండమైన ప్రదర్శనాలు జరుపబడినవి. కార్మికులు వీటిద్వారా తమ తీవ్ర అసమ్మతిని తెలిపారు. కాని అధికార్లు ఆహారపదార్థాల సప్లయివిషయం కాని, గుడ్డసప్లయి విషయంకాని చక్కబర్చుటకు పూనుకొనలేదు. కార్మికుల అవస్థను తొలగించుటకు కించిత్తైన ప్రయత్నించలేదు. ఎన్నాళ్ళని కార్మికులు యీ అవస్థలను సహించగలుగు తారు. తమ ఐక్యతాశక్తిద్వారా అధికార్లమీద వత్తిడి తీసుకొచ్చి తమకు ఆహారపదార్థాలను సక్రమంగా సప్లయి చేసేట్టు ఆందోళన సాగించపూనుకున్నారు. తమపోరాటశక్తిని విజృంభింపచేశారు.

గుంతకల్ పనివారల పోరాటం

గుంతకల్ బ్రాంచిలో లైనుమీదనే కాకుండా గుంతకల్ కేంద్రంలో సహితం 6 నెలల నుండి కార్మికులు గుడ్డ సప్లయి లేక బాధపడుతున్నారు. దీనికితోడు గ్రైన్ షాపులో సరుకులు కూడా సక్రమంగా సప్లయికావటంలేదు. చిటి సప్లయి బాధ కూడా వీరికి అధికంగా ఒకటివున్నది. రైల్వే పనివారలకు రోజుకు ఒక గంట మాత్రమే పంపులను వదులుతుంటారు. ఆ తర్వాత సప్లయి లేనేలేదు. కాని రాత్రింబవళ్ళు 26 వేల గాలన్ల నీటిని ప్రతినెల సప్లయి చేస్తుంటారు. కాపులనుకొట్టి గర్లంకు వేయటంగావున్నది. కార్మికులు నీళ్ళ బాధకు బాధపడుతుంటే, రాత్రింబవళ్ళు 26 వేల గాలన్లనీరు. దీనిమీద రెండు సంవత్సరాల నుంచి కార్మికులు ఆందోళన సాగిస్తున్నారు. కార్మికులందరూకలిసి అధికార్లవద్దకు యెన్నో సార్లు డెప్యుటేషన్‌గావెళ్ళి చెప్పుకున్నారు. అధికార్లు మౌనవ్రతం వహించారు. దీని మీదట కార్మికులు యీ నెల 19వ తేదీన ఆఫీసు డిపార్టుమెంటుల స్టాఫ్ 2 గంటలపాటు సమ్మెచేశారు. ఈ దెబ్బ లోట అధికార్లు కాదిపత్రి కేంద్రంలో మూలుగుతూ పడున్న గుడ్డల బేళ్ళను వెంటనే గుంటకల్ గ్రైన్ షాపుకు తెప్పించారు. ఇంతే కాకుండా స్టాఫ్‌కు అవసరమైన సరుకుల నన్నిటిని వెంటనే తెప్పించి సప్లయి చేయించారు.

గుత్తికార్మికుల పోరాటం

గుత్తి లోకోషెడ్డులో చాలాసీనియర్లయిన 15 మంది సబ్‌స్టిట్యూట్లను పనిలోనుంచి తొలగించారు. జూనియర్లగావున్న పనివార్లను ప్రమోట్‌చేయ మొదలుపెట్టారు. వుదాహరణకు జూనియరయిన గ్రీజరునుఫ్యూయల్ మేస్త్రీగా ప్రమోటుచేశారు. కార్మికులు పెట్టుకుంటున్న మహజర్లను కిందనేతొక్కిపట్టి పైఆఫీసర్లకు పోనివ్వటంలేదు. ఆ వసర సమయాలలో సెలవివ్వకపోవటంవల్ల కార్మికులు గైరుహాజరు కావలసివస్తున్నది. ఈ పరిస్థితుల్లో అధికార్లు కార్మికులకు వార్నింగు స్లిప్పులిచ్చి పనులనుంచి తొలగించచూస్తున్నారు.

ఈకారణాలన్నిటివల్ల లోకోషెడ్డు కార్మి కులు అసంతృప్తిచెంది అసమ్మతిగా ఒక గంటసమ్మెచేశారు. సౌమ్యంగా పరిష్క రించటానికి పూనుకొనవలసిందిపోయి, అధి కార్లు కార్మికులను మరింత రెచ్చగొట్టుటకు పోలీసులనుపిలిపించారు. కార్మికులు అధైర్య పడకుండ నిలబడ్డారు. తుదకు అధికార్లు వారి నాయకులనుపిలిపించి వారితో సంప్రతింపులు జరిపి కార్మికులకోర్కెలను అంగీకరించారు.

హుబ్లీ కార్మికుల నిరసన

హుబ్లీ కార్మికులకు ఆహారపదార్థాల సప్లయి విషయంలో వారానికి 1 శేరు బియ్యం 1 శేరు గోధుమలు, ముప్పాతికశేరు జవారి సప్లయిచేయటం పద్ధతిగా వున్నది. కాని నవంబరులో 1 శేరు బియ్యాన్ని ముప్పాతిక శేరుకు తగ్గించారు. కార్మికులు యీ రేషన్ తగ్గింపుకు సహించలేక 8 వేలమంది బహి రంగసభజరిపి దీనిని ఖండించారు.

4000 మంది డిసెంబరు 5న ఆహారం తీసుకొనకుండా జిల్లామేజిస్ట్రేటువద్దకు ప్రద ర్శనంగావెళ్ళి చెప్పుకున్నారు. దీనికి ఆయన పనేమి అన్నారు, రేషనింగు వద్దన్న పనే అడుగడుగుకు వెళ్ళారు. అప్పుడు బియ్యం పూర్తిగా సప్లయి చేయిస్తానని హామీ యిచ్చి వెంటనే మరొక కేంద్రంనుంచి తెప్పించి సప్లయి చేయించారు.

కార్మికుల ఆహారసమస్య విషయంలో సమ్మెలుచేసే పరిస్థితికి దిగుతున్నారంటే దీనికంతటికీ బాధ్యత అధికార్లదే. ఇప్పు డైన తమ బాధ్యత తెలుసుకొని, ఆహార పదార్థాలను సక్రమంగా సప్లయిచేయుటకు పూనుకోవాలి. స్టోరువాన్లను ఒకే రోజున మద్రాసునుంచి బిట్రగుంటకు, బిట్రగుంట నుంచి బెజవాడకు, బెజవాడ నుంచి రాజ మండ్రికి, రాజమండ్రి నుంచి వాల్తేరుకు నడపాలి.

తెలంగాణాను సైనిక కేంద్రంగా మారుస్తున్నారు

హైద్రాబాదు సంస్థానాన్ని ముఖ్యంగా తెలంగాణాను బ్రిటిష్ సామ్రాజ్యవాదులు బ్రహ్మాండమైన సైనిక కేంద్రంగా మార్చు స్కీము చాలా చురుకుగా అమలు జరుగు చున్నది.

నైజాం ప్రభుత్వం బేగంపేట విమాన కేంద్రాన్ని విస్తృత పరచుటకు, అభివృద్ధి చేయుటకు 85 లక్షల రూపాయలు గ్రాంటు యిచ్చింది. ఏడుటన్నుల విమానాలు దిగుటకు ఎగురుటకు ఏర్పాటు, వాటి రిపేరింగుకు వర్కుషాపు నిర్మాణం జరుగుచున్నది.

ఇప్పుడుండు విమానకేంద్రానికి సమీపంగా నున్న బేగంపేట గ్రామాన్ని ఇందుకొరకే స్వాధీన పర్చుకోబోతున్నారు. బేగంపేట హైద్రాబాదు నగరంనుండి నాలుగుమైళ్ళ పైన ఉన్నది.

భారతదేశం పైనుండి ప్రయాణంచేసే మహాసముద్రం (Trans oceanic) విమా నాలు దిగుటకు ఒక స్టేషన్ హైద్రాబాదుకు 50 మైళ్ళ పైనవుండె బిబాంసాగరు ప్రాంతంలో ఏర్పాటు చేయనున్నారు. ఇది 50 మైళ్ళ వైశాల్యంగల పెద్ద ప్రాజెక్టు.

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE